అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 20 సెప్టెంబర్ 2025 పేజీలు : 04

మెడికల్ కాలేజీల వ్యవహారంలో పిపిపి విధానంలో ముందుకు వెళితే

వైసీపీ ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తుంది.

- వైసీపీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా హెచ్చరిక - పెనుకొండ మెడికల్ కాలేజీ భవనాలను పరిశీలించిన వైసిపి జిల్లా నేతలు

- శ్రీ సత్యసాయి జిల్లా నుంచి భారీ ఎత్తున నేతలు రాక

శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ లో మెడికల్ కళాశాల భవన సముదాయం వద్ద వైసీపీ నాయకులు కార్యకర్తల దృశ్యాలు

కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య, అనంతపురం జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ, అనంతపురం మేయర్ వశీం,డిప్యూటీ మేయర్ వాసంతి, వైసిపి జిల్లా నేతలు మహాలక్ష్మీ శ్రీనివాసు,నదీం, ఉమ్మడి మదన్‌మోహన్‌రెడ్డి, సాకే చంద్ర, సుధీర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి,ఉమ్మడి అనంతపురం జిల్లాలోని వైసీపీ పార్టీ ముఖ్య నాయకులు, యువజన విద్యార్థి విభాగాల అధ్యక్షులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

అనంతపురం, సెప్టెంబర్ 19, (ప్రభాతవార్త బ్యూరో)

రాష్ట్రంలో మెడికల్ కాలేజీల వ్యవహారంలో పిపిపి మోడల్ లో ముందుకెళ్తే కలిసి కలిసి వచ్చే శక్తులతో కలసి వైసిపి ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తుందని వైసిపి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా హెచ్చరించారు. శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్ తరహాలో పాలకులను తరిమి తరిమికొట్టినట్టే సీఎం చంద్రబాబును కూడా తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఆయన హెచ్చరించారు. మెడికల్ కళాశాలలో ప్రైవేట్ పరం చేయడానికి వ్యతిరేకిస్తూ చలో మెడికల్ కళాశాల కార్యక్రమాన్ని శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ లో శనివారం పెద్ద ఎత్తున చేపట్టారు. పెనుకొండ లో నిర్మాణంలో ఉన్న భవన సముదాయాన్ని ఉమ్మడి అనంతపురం జిల్లా వైసిపి నేతలు పరిశీలించి రాష్ట్ర కూటమి ప్రభుత్వం చర్యలను నిరసిస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన అన్ని నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా వైసిపి జిల్లా అధ్యక్షులు ఉషశ్రీ చరణ్, అనంతపురం జిల్లా వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, ఇతర ముఖ్యమైన నాయకులంతా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అసలు కళాశాల నిర్మాణమే లేదన్న అధికార పార్టీ నాయకులు ఒకసారి కళ్ళు తెరిచి చూడాలంటూ మెడికల్ కళాశాల భవనాలను నాయకులు చూపించారు. ఈ సందర్భంగా వైసిపి నేతలు మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎప్పుడు ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ఒకేసారి 17 మెడికల్ కళాశాలను తీసుకొచ్చిన ఘనత ఒక వైయస్ జగన్మోహన్ రెడ్డికి మాత్రమే దక్కుతుందన్నారు. అయితే నాలుగుసార్లు ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు కనీసం ఒక్క మెడికల్ కళాశాల తీసుకురాకపోగా.. ఉన్న వాటిని కూడా ప్రైవేట్ పరం చేస్తున్నారన్నారు. రేపు ఇదే పద్ధతి కొనసాగితే మిగిలిన అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలను ప్రైవేట్ పరం చేస్తారేమోనన్న సందేహాన్ని నేతలు వ్యక్తం చేశారు. ప్రైవేట్ వ్యక్తులు దీనిని తీసుకుంటే ఖచ్చితంగా 2029లో తిరిగి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని హెచ్చరించారు. పెనుకొండ మెడికల్ కాలేజీ భవన నిర్మాణ పనులు పరిశీలించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలలో శ్రీ సత్య సాయి జిల్లా వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషాశ్రీచరణ్ , వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి , హిందూపురం పార్లమెంటు పరిశీలకులు రమేష్ రెడ్డి, రాప్తాడు సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి, మడకశిర సమన్వయకర్త లక్కప్ప,, హిందూపురం సమన్వయకర్త డిఎన్ దీపిక, కదిరి సమన్వయకర్త మక్బుల్, ఉరవకొండ సమన్వయకర్త వై విశ్వేశ్వర్ రెడ్డి, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య, అనంతపురం జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ, అనంతపురం మేయర్ వశీం,డిప్యూటీ మేయర్ వాసంతి, వైసిపి జిల్లా నేతలు మహాలక్ష్మీ శ్రీనివాసు,నదీం, ఉమ్మడి మదన్‌మోహన్‌రెడ్డి, సాకే చంద్ర, సుధీర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి,ఉమ్మడి అనంతపురం జిల్లాలోని వైసీపీ పార్టీ ముఖ్య నాయకులు, యువజన విద్యార్థి విభాగాల అధ్యక్షులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో

ఆర్డిటి ప్రభావం పడేనా?

- భయం నీడల్లో టిడిపి స్థానిక నేతలు
- ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఏ లైసెన్స్ ఇష్యూలో కేంద్రం నాన్చివేత ధోరణి
- లబ్ధిదారుల ఆందోళనతో బలపడుతున్న ఉద్యమం
- ఎమ్మెల్యేలు, ఎంపీల ఇళ్ల వద్ద నిరసనలకు జాయింట్ యాక్షన్ కమిటీ సన్నాహాలు
- చంద్రబాబు సర్కార్ స్పందించేనా?

అనంతపురం, సెప్టెంబర్ 19, (ప్రభాతవార్త బ్యూరో)

ఉమ్మడి అనంతపురం జిల్లాలో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్.డి. టీ) లబ్ధిదారుల ఆందోళన కొత్త పుంతలు తొక్కుతోంది. ఈనెల 12, 15 తేదీల్లో అనంతపురం జిల్లా కేంద్రంలో ఆర్డిటి లబ్ధిదారులు ర్యాలీ చేసి జిల్లా కలెక్టరేట్‌వద్ద వేలాదిమందితో నిర్వహించిన భారీనిరసనలు చూస్తే వారిలో ఆక్రోసం ఎలా ఉందో అర్థం అవుతుంది. ఊరు వాడ కదిలి వచ్చి ఆర్డిటికీ ఎఫ్ సి ఆర్ ఏ లైసెన్స్ ఇవ్వాల్సిందే, ఎన్డీఏ ప్రభుత్వంలో కీలకంగా ఉన్న సీఎంచంద్రబాబు అనుకుంటే నిమిషాల్లో పని అవుతుందని జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు, వివిధ సంఘాల్లో ఉన్న మహిళ నాయకులు గట్టిగానే డిమాండ్ చేశారు. ఆర్డిటి ఇష్యూలో ప్రజల ఆగ్రహాన్ని స్వయంగా చూసిన నిఘాధికారులు పరిస్థితులను కేంద్ర, రాష్ట్ర అధికారులకు నివేదించి ఉంటారు. ఎస్సీ ,ఎస్టీ, బీసీ సంఘాలు, ఇతర ప్రజా సంఘాలతో కలిసి సేవ్ ఆర్ డి టి జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పడి ఉద్యమాన్ని తీవ్రతం చేస్తోంది. అధికార తెలుగుదేశం పార్టీతో పాటు వైసీపీ ,సీపీఐ, సిపిఎం అన్ని రాజకీయ పార్టీల నేతలు తమదైన శైలిలో ఆర్డిటి కీ ఎఫ్ సి ఆర్ ఏ ఐ లైసెన్స్ ఇవ్వాల్సిందే అంటున్నారు. వైసిపి పాదయాత్ర చేయగా టిడిపి తరఫున ఎమ్మెల్యేలు , మంత్రులు రాష్ట్రంలో సీఎంను కలవడంతోపాటు కేంద్రంలో కేంద్ర హోం శాఖ మంత్రి ఆ విషయాన్ని కూడా కలిశారు. ఈ విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎవరు ప్రయత్నాలు వారు చేసినా ఆర్డిటి ఫైలుకు క్లియరెన్స్ లభించలేదు. ఐదు దశాబ్దాలుగా ఆర్డిటి సంస్థ విశాల దృక్పథంతో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పరిగణలోకి తీసుకోకుండా సాంకేతిక కారణాలు, చిన్న చిన్న పొరపాట్లు దృష్టిలో పెట్టుకొని ఆర్టీడీకి ఎఫ్ సి ఆర్ ఏ లైసెన్సులు ఇవ్వడంలో జాప్యం చేయడం ఎంతవరకు సబబు? ఎన్డీఏ ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉన్న తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎందుకు గట్టిగా స్పందించలేదు? అని ఆర్డిటి లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు. ఆర్ డి టి సమస్యపై సీఎం లేఖ రాయడం, ఆ పార్టీ ఎమ్మెల్యేలు , ఎంపీలు వివిధ రూపాల్లో గతంలో ప్రయత్నం చేశారని, ప్రస్తుతం గట్టిగా స్పందించకుండా మౌనంగా ఉంటున్నారని, కూటమి ప్రభుత్వ పెద్దలు స్పందించకపోతే ఆర్డిటికి ఎస్ సి ఆర్ ఏ లైసెన్సు రాదని లబ్దిదారులు, వివిధ ఎస్సీ ఎస్టీ సంఘాల నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తమ ఆందోళన కార్యక్రమాలను వివిధ రూపాల్లో ఉధృతం చేయాలని , అందులో భాగంగా రాబోయే రోజుల్లో ఎమ్మెల్యేలు, ఎంపీల ఇళ్ల వద్ద నిరసన, ప్రజాప్రతిని గోరావ్ లాంటి నిరసన కార్యక్రమాలను చేయాలని ఆలోచనలో సేవ్ ఆర్డిటి జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు యోచిస్తున్నట్లు సమాచారం. ఈ నిరసన కార్యక్రమాలు వివిధ రూపాల్లో నియోజకవర్గాలు, మండలాల్లో జరిగితే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆర్డిటి లబ్ధిదారుల ప్రభావం పడుతుందని స్థానిక టిడిపి నాయకులు కూడా ఆందోళన చెందుతున్నారు. మహిళలకు ఉచిత బస్సు, అన్న క్యాంటీన్లు, పింఛన్ లాంటివి తమకు సానుకూలంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పనిచేస్తాయని ఆశిస్తుంటే ఆర్డిటి సమస్య వల్ల ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని కొందరు టిడిపి స్థానిక నేతలు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మూడు నెలల్లో ముందుగానే వచ్చే జనవరిలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించేందుకు రంగం సిద్ధం చేస్తుంది. ఈమేరకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ తాజాగా జారీ చేసిన ఉత్తర్వులు ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల సంబంధించి గ్రామపంచాయతీలోనూ, తాసిల్దార్ కార్యాలయంలోనూ అలజడి మొదలైంది. గత మూడు, నాలుగు దపాలకు సంబంధించి రిజర్వేషన్లు, ఇతర వివరాలను క్రోడీకరించి ఉన్నతాధికారులకు నివేదికలు పంపే పనిలో నిమగ్నమయ్యారు. ఇందులో భాగంగా అధికారంలో కీలక భాగస్వామిగా ఉన్న తెలుగుదేశం స్థానిక నాయకులు కూడా స్థానిక సంస్థల ఎన్నికలపై ఆరా తీస్తున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల నాటికి ఆర్డిటి సమస్య పరిష్కారం కాకపోతే తమకు నష్టం జరిగే అవకాశం ఉందని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న టిడిపి నేతలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమీ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతనే ఉంది... హైదరాబాద్ కు చెందిన ఎల్. ఆర్ .పి .ఎఫ్. అనే సంస్థ ఫిర్యాదుతో ఈ ఏడాది ఏప్రిల్లో21 తేదీన ఎఫ్ సి ఆర్ ఎ లైసెన్స్ రద్దు అయ్యింది. అయితే కూటమి ప్రభుత్వ ఎంపీలు కేంద్ర అధికారులను కలిసి వినిపించడంతో మే 16 తేదీన మళ్లీ కొత్తగా ఆర్.డి. టీ దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఇచ్చారు. అందులో భాగంగా కేంద్ర హోంశా అడిగిన నివేదికలన్నీ ఆర్డిటి వారు పంపారు. అయినప్పటికీ కొత్త దరఖాస్తు పై కేంద్రం జాప్యం చేస్తున్నడంతో ఆర్డిటి లబ్ధిదారుల్లో ఆందోళన కనిపిస్తుంది. రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ను ఆంధ్ర , తెలంగాణ రాష్ట్రంలలో 1969లో ప్రముఖ స్వచ్ఛంద సేవకుడు విన్సెంట్ ఫెరర్ నేతృత్వంలో ఏర్పాటయింది. అప్పటినుంచి ఆర్ డి టి సంస్థ ప్రతినిధులు నిర్విరామంగా చేసిన కృషి ఫలితంగా, విదేశాలకు సంబంధించి దాతలు ఇచ్చిన విరాళాలు ఎఫ్ సి ఆర్ ఏ అనుమతితో ఎన్నో ఏళ్లుగా రావడంతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్విరామంగా కొనసాగుతూ వచ్చాయి. దివంగత విన్సెంట్ ఫెరర్ నేతృత్వంలో గతంలో కార్యక్రమాలు జరిగితే ప్రస్తుతం ఆర్డిటి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మంచో ఫెరర్, అన్నే ఫెరర్, విశాల ఫెరర్, ఇతర డైరెక్టర్లు, సిబ్బంది ముందుకు తీసుకెళ్తున్నారు.. ఆర్డిటికీ ఎఫ్ సి ఆర్ ఏ లైసెన్సు రాకపోతే ఉమ్మడి అనంతపురం జిల్లాలోనే కాకుండా ఆంధ్ర , తెలంగాణ జిల్లాల్లో పలు ప్రాంతాల్లో అభివృద్ధి, సంక్షేమం, సేవా కార్యక్రమాలు నిలిచిపోయే అవకాశం ఉంది. రాజకీయాలకు అతీతంగా ముందుకు సాగుతున్న ఆర్డిటి సేవా , అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అంతర్రాష్ట్ర దొంగలు అరెస్ట్

35 లక్షల విలువ చేసే 304 గ్రాముల బంగారు ఆభరణాలు, 35,500 వేల నగదు, నకిలీ 500 రూపాయల నోట్లు , ప్రింటర్, 2 ద్విచక్ర వాహనాలు స్వాధీనం. జిల్లా ఎస్పీ పి. జగదీష్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ పి జగదీష్

నిందితుల నుండి రికవరీ చేసిన 34 లక్షలు విలువచేసే 34 గ్రాముల ఆభరణాలు

అనంతపురం కలెక్టరేట్ సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

ఇద్దరు అంతర్రాష్ట్ర చైన్ స్నాచర్లు మరియు నకిలీ నోట్ల తయారీ చెలామణీ నిందితులను సిసిఎస్ పోలీసులతో కలసి అరెస్టు చేసిన పుట్లూరు పోలీసులు తాజాగా 12 కేసుల ఛేదింపు చేశారని జిల్లా ఎస్పీ పి జగదీశ్ చెప్పారు. ఈ ఇద్దరి నిందితులలో ఒకరు పాత నేరస్తుడు సదరు నిందితుడిపై ఆంధ్ర, కర్నాటక రాష్ట్రాలలో 06 కేసులు జల్సాలకు అలవాటుపడి వాటిని తీర్చుకునేందుకు దొంగలుగా మారిన మారారు అన్నారు. శుక్రవారం అనంతపురం పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో మీడియా సమావేశం నిర్వహించి వివరాలు జిల్లా పి జగదీష్ వెల్లడించారు. కమ్మదూరు మండల కేంద్రంలో నివాసం ఉంటున్న ఎం బస్వంత్, కంబదూరు భోగం రాజు , ఈ నేపథ్యంలో ఈ ఇద్దరు నిందితులు మంచి స్నేహితులు. క్రికెట్ బెట్టింగ్, పేకాట, తదితర వ్యసనాలకు ఆలవాటుపడి అప్పులు చేశారు. ఈ అప్పులు తీర్చడానికి మరియు వ్యసనాల కొనసాగింపు కోసం ఎలాగైనా సులువుగా డబ్బులు సంపాదించాలని భావించారు. చైన్ స్నాచింగులు మరియు నకిలీ నోట్ల తయారీ, చలామణికి పాల్పడాలని వ్యూహరచన చేసుకున్నారు. ఇరువురి పైన పలు రకాల స్టేషన్లో చైన్ స్నాకర్ దొంగలుగా 12 కేసులు నమోదయ్యాయని వీరి నుండి బంగారు మొత్తం రికవరీ చేశామన్నారు. కలర్ ప్రింటర్ ద్వారా నకిలీ నోట్లు తయారు చేయడం మొదలెట్టారు. లాంగ్ నోట్ బుక్ లలోని వైట్ పేపర్లు తీసుకుని వాటిల్లో ఒరిజినల్ కరెన్సీ నోట్లను జిరాక్స్ చేసి చెలామణి చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక నిఘా వేశారు. పుట్లూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ అయిన పి.సత్యబాబు, అనంతపురము సెంట్రల్ క్రైమ్ స్టేషన్ సి.సి.ఎస్ ఇన్స్పెక్టర్లు శేషగిరి, జయపాల్ రెడ్డి, వలి బాషు, ఎస్సై. రాజశేఖర్ రెడ్డి , హెడ్ కానిస్టేబుళ్లు మల్లికార్జున, చంద్ర శేఖర్, తిరుమలేశు, శ్రీధర్ ఫణి, వెంగప్ప, మక్బుల్, కిరణ్, రఘునాథ రెడ్డి, వేణుగోపాల్, భాస్కర్, మధు మరియు శిద్బి రంజిత్ కుమార్, బాలకృష్ణ, జయరామ్, ఆసిఫ్, దాస్ మరియు పుట్లూరు పోలీసు స్టేషన్ సిబ్బంది ఏ.ఎస్ఐ. అనీష్ బాష, హెచ్ సి ఎస్, నూరుళ్ళ, అబ్దుల్ రహిమాన్ మరియు పీసీలు రమేశ్, నరేశ్ కుమార్, శివశంకర్, అల్తాఫ్ లు ప్రత్యేక బృందంగా ఏర్పడి రాబడిన సమాచారంతో వీరిని పుట్లూరు మండలం శెనగల గూడూరు గ్రామ సమీపంలో స్పీడ్ బ్రేకర్ వద్ద ఈరోజు పట్టుకున్నారు. జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఈ పోలీసు బృందాలకు రివార్డ్ లు ఇచ్చి అభినందించారు.

దొంగ నోట్లు ప్రింట్ చేసి పరికరాలను చూపిస్తున్న ఎస్పి

నాడు.. నేడుతో అర్ధాంతరంగా ఆగిన పాఠశాల భవనాల పనులను తన స్వంత నిధులతో నిర్మిస్తున్న ఎమ్మెల్యే అమిలినేని

పాఠశాల భవన నిర్మాణం పనులను పరిశీలిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారులు

కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 19, (ప్రభాతవార్త)

కళ్యాణ్‌దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు విద్యార్థుల పట్లఉన్న శ్రద్ధకునిదర్శం కళ్యాణదుర్గం మండలం పాలవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనాల నిర్మాణాలు.. గతప్రభుత్వం నాడు.. నేడు పేరుతో భవనాలను ఎక్కడికక్కడ నిధులులేక అర్ధాంతరంగాఆగిపోయినటు వంటి తరగతి భవనాలను తన సొంత నిధులు 50 లక్షల రూపాయలతో ప్రస్తుతం నిర్మిస్తున్నారు. ఈభవనాల పనులను శనివారం అనంతపురం జిల్లా ఉపవిద్యాశాఖ అధికారి బీ శ్రీనివాసులు, కళ్యాణదుర్గం మండల విద్యాశాఖ అధికారి విజయకుమారి, ఈకొత్త తరగతి భవనాల పనులను పర్యవెక్షించారు. ఎస్సార్సీ ట్రస్టు వారు చేస్తున్నటువంటి అభివృద్ధి పనులను చూసి ఇంత నాణ్యత, ఇంత వేగంగా పనులను చేయిస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుకు అధికారులు కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ పనులను ఎస్సార్సీ ట్రస్ట్ ప్రతినిధి, బిఎస్ఎన్ఎల్ టాక్ సభ్యుడు అమర రామ మోహ న్ దగ్గరుండి ఈ పనులను పర్యవేక్షించడం పట్ల ఆయనను అధికారులు ప్రశంశించారు.. ఈ పనులకు సహకరిస్తున్న పాలవాయి గ్రామ ప్రజలకు, పాఠశాల కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు అనంతనేని వెంకటేష్, పాఠశాల కమిటీ చైర్మన్ హనుమంతరాయుడు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల భవనాల పనులను చూసి అభినందించిన విద్యాశాఖ అధికారులు

స్త్రీ శిశు సంక్షేమ శాఖలో అవినీతిపై కలెక్టర్ ఆగ్రహం

సీనియర్ అసిస్టెంట్ పై విచారణకు ఆదేశం - విచారణ అధికారినిగా ఆర్జెడి రోహిణి

వార్త ప్రభావం

శ్రీ సత్యసాయి జిల్లా, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లా స్త్రీ శిశుసంక్షేమశాఖలో జరుగుతున్నఅవినీతి బాగోతంపై జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందులో పనిచేస్తున్న సీనియర్‌అసిస్టెంట్ నారాయణరెడ్డి అవినీతి అక్రమ లపై నూతన కలెక్టర్ సత్వర విచారణకు ఆదేశాలు జారీచేశారు. ఆయన అవినీతి అక్రమాలపై తీవ్రంగా పరిగణించిన కలెక్టర్ తక్షణమే విచారణకు ఆదేశించారు. విచారణ అధికారినిగా కర్నూలు ఆర్‌జెడి రోహిణినీ ఏర్పాటుచేశారు. గత కొన్నేళ్లుగా నారాయణరెడ్డి ఆ శాఖలో ఫెవికాల్ వీరునిగా తిష్ట వేసి భారీ ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడుతూ స్థిరాస్తులు కూడబెట్టినట్లు తెలుస్తోంది. ఈయన కోట్లాది రూపాయల అక్రమార్జనతో శిశు సంక్షేమ శాఖ ద్వారా ఆస్తులు కూడబెట్టినట్లు ఉమ్మడి అనంత జిల్లా వ్యాప్తంగా ఆరోపణలు ఉన్నాయి. ఈయన అవినీతిపైన్సందించిన నూతన కలెక్టర్ అవినీతి అక్రమాలపై ఆరోపణ లు ఎదుర్కొంటున్న సీనియర్ అసిస్టెంట్ నారాయణరెడ్డి పై సమగ్రమైన విచారణకు ఆదేశించారు. ఈ విషయంపై ఐసిడిఎస్ పిడి ప్రమీల రెడ్డిని ప్రభాతవార్త సంప్రదించగా, విచారణకు ఆదేశించిన మాట వాస్తవమేనని, ఒకటి రెండు రోజుల్లో విచారణ చేసే అవకాశం ఉన్నట్లు తెలియజేశారు.

రహదారుల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- పనులు పూర్తి అయ్యాక బిల్లులు నెలలోపు ఖచ్చితంగా ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలి- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్

అనంతపురం కలెక్టరేట్ సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

జిల్లాలో రహదారుల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, పనులు పూర్తి అయ్యాక బిల్లులు నెలలోపు ఖచ్చితంగా ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఆర్.అండ్.బి, పంచాయతీ రాజ్, ఆర్.డబ్ల్యు.ఎస్, ఎంఎస్ఐడిసి, సమగ్ర శిక్ష, హౌసింగ్, ఇతర ఇంజనీరింగ్ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా శాఖల పరిధిలో చేపడుతున్న వివిధ రకాల పనుల్లో ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలన్నారు. పనులు పూర్తి అయ్యాక నెల దాటి ఒక్క బిల్ పెండింగ్ ఉండడానికి వీలు లేదన్నారు. కింద స్థాయిలో నెలదాటి అధికారుల దగ్గర ఉండరాదని, ఆన్ లైన్ లో బిల్ అప్లోడ్ చేయాలన్నారు. ఇందులో ఏదైనా తేడా కనిపిస్తే ఉపేక్షించేది లేదన్నారు. నెలకొకసారి ఇంజనీరింగ్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. వచ్చే నెలకు సంబంధించి ఆర్.అండ్.బి పరిధిలో లక్ష్యం నిర్దేశించుకుని రహదారుల పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయా శాఖల అధికారులు పనుల వారిగా వివరాలు, ఎంత విలువైన పని పూర్తి చేశారు, ఎంత బిల్లు అప్లోడ్ చేశారు అనేది తెలపాలన్నారు. ఆర్.అండ్.బి శాఖ పరిధిలో జాతీయ, రాష్ట్ర రహదారుల గురించి ఎస్ఈ వివరించారు. జాతీయ రహదారి ఎన్.హెచ్44, ఎన్.హెచ్ 42, ఎన్.హెచ్544డి, ఎన్.హెచ్544డిడి మరియు ముఖ్యమైన రహదారుల గురించి తెలిపారు. ఆర్.అండ్.బి పరిధిలో మంజూరైన ఎండిఆర్ పనులకు సంబంధించిన టెండర్ల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలన్నారు. ఆర్డబ్ల్యుఎస్ శాఖకు సంబంధించి జల్ జీవన్ మిషన్ కింద 798 పనులు మంజూరు కాగా, ఇప్పటివరకు 410 పనులు పూర్తి కాగా, 354 పనులు పురోగతిలో ఉండగా, వాటిని వేగంగా చేపట్టాలన్నారు. డిఎంఎఫ్ గ్రాంట్ కింద, ఉపాధి హామీ కింద చేపట్టిన సిసి ఓపెన్ డ్రైన్ సిస్టం పనులు మొదలుకానివి మొదలు పెట్టాలని ఆదేశించారు. పీఎంశ్రీ కింద జిల్లాలో 42 పాఠశాలలు ఉండగా, ఆయా పాఠశాలల్లో వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని, ఇందుకు సంబంధించి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లతో వర్క్ షాప్ నిర్వహించాలన్నారు. హౌసింగ్ శాఖ కింద అక్టోబర్ 2వతేదీ నాటికి జిల్లాకు కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు ప్రతివారం లక్ష్యం నిర్దేశించుకుని పనులు చేపట్టాలని, ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. టిడ్కో పరిధిలో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయడం, ఇళ్లలో మౌలిక వసతులు కల్పించడం చేపట్టాలని, ఇందుకు సంబంధించి మున్సిపల్ కమిషనర్ లతో సమన్వయం చేసుకొని పని చేయాలన్నారు. జాతీయ రహదారులకు సంబంధించి పెండింగ్ ఉన్న భూసేకరణ పూర్తి చేయడంపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, పీఆర్ ఎస్ఈ సుబ్బారాయుడు, హౌసింగ్ పిడి శైలజ, ఎన్.హెచ్ పిడి తరుణ్, పబ్లిక్ హెల్త్ ఈఈ ఆదినారాయణ, ఎపిఎంఎస్ఐడిసి ఈఈ శ్రీనివాసులు, ఆర్.అండ్.బి ఈఈ రాజగోపాల్, డిఈ కాటమయ్య, టిడ్కో ఈఈ సుధారాణి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

దస్తావేజు లేఖరుల పెన్ డౌన్

నిరసన తెలుపు తున్న దస్తావేజు లేఖ రులు

హిందూపురం టౌన్ సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా దస్తావేజు లేకరుల పెన్ డౌన్ సమ్మెలో భాగంగా శుక్రవారం హిందూపురం పట్టణంలోని దస్తావేజు లేఖరులు పెన్డౌన్ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ శాఖ నూతనంగా ప్రవేశపెట్టిన ఆధార్ ఓటిపి, ఆస్తుల రిజిస్ట్రేషన్ కు సంబంధించి కార్డు ప్రైమ్ 2.0 లో సాంకేతిక లోపాల వలన వలన ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. వివిధ సమస్యలను ప్రస్తావిస్తూ పరిష్కరించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో హిందూపురం దస్తా లేఖరుల సంఘం నాయకులు చౌడేష్, రాంప్రసాద్, హనుమంత రెడ్డి, లక్ష్మీనారాయణ, బాలాజీ బద్రి దస్తావేజు లేఖరులు పాల్గొన్నారు.

కళ్యాణ మండపం నిర్మాణానికి విరాళం

విరాళం అంద జేస్తున్న మంగేష్ దంప తులు

హిందూపురం టౌన్ సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

హిందూపురం పట్టణంలోని లక్ష్మీపురం శ్రీ బాలాజీ ఆలయం సమీపంలో బలిజ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న కళ్యాణ మండప నిర్మాణానికి తెలుగుదేశం పార్టీ నాయకుడు మంగేష్ దంపతులు శుక్రవారం నిర్వాహకులకు 1,11,006 రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా కళ్యాణ మండపం నిర్మాణ నిర్వాహకులు దాత మంగేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

పదోన్నతి పై వెళ్లిన అధికారికి విడ్కోలు

బదిలీ అధికారిని సన్మానిస్తున్న నాయకులు

కనేకల్లు సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

మండల పరిధి లోని మేజర్ గ్రామ పంచాయతీ యర్రగుంట గ్రామ సచివా లయం లో పంచాయతీ కార్యదర్శిగా గంగాధర విధులు నిర్వహిస్తూ పదోన్నతి పొందడంతో ఆయనకు స్థానిక కార్యాలయంలో సర్పంచ్ వన్నూరమ్మ,ఎంపిడిఓ చంద్రమోళి ఆధ్వర్యం లో పంచాయతీ కార్యదర్శి గంగాధర్ కి వీడ్కోలు సభ నిర్వహించారు. 4 గ్రేడ్ నుండి 3 గ్రేడ్ కు పదోన్నతి పై దగ్గర కునుంపల్లి పంచాయతీ కార్యదర్శి గా బదిలీ కావడంతో వీడ్కోలుసభ ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వన్నూరమ్మ మాట్లడుతు గంగాధర్ ఇక్కడ పనిచేసినంత కాలం సచివాలయం సిబ్బందితో,ప్రజలతో,రాజకీయ నాయకులతో,అందరికీ అనుకూలంగా అంటూ తమ విధులను సక్రమంగా నిర్వహించారని. చెప్పారు. అలాగే మంచి మానవత్వం,మంచితనం మాటతీరు వలన అందరినీ ఆకట్టుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు టీడీపీ నాయకులు వన్నారెడ్డి కనేకల్ వైసిపి మండల కార్యదర్శి హనుమంతు,సచివాలయం సిబ్బంది,ప్రజలు పూలమాల తో సన్మానించి వీడ్కోలు పలికారు.

కేటీయస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "సురక్ష వాహనం ద్వారా అవగాహన సదస్సు

హాజరైన విద్యార్థినీ విద్యార్థులు

అవగాహన సదస్సులో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు

రాయదుర్గం రూరల్ ,సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:

రాయదుర్గం స్థానిక కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ గారి ఆదేశాల మేరకు సురక్ష వాహనం ద్వారా విద్యార్థినీ విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా పోలీసులు ఎల్ఈడి ప్రొజెక్టర్ ద్వారా సైబర్ నేరాలు జరిగే తీరును రోడ్డు భద్రతకు సంబంధించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అలాగే బాల్య వివాహాల గురించి ప్రతి ఒక్కరూ వారి వారి తల్లిదండ్రులకు సమాజంలో అవగాహన కలిగించే వీడియోలను ప్రదర్శించడం జరిగింది. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే లక్ష్మీనారాయణ విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ వీడియోల ద్వారా మీరు చైతన్యవంతులై వీటి పట్ల అవగాహన పెంచుకొని అప్రమత్తంగా ఉండాలని ఎప్పటికప్పుడు సైబర్ నేరాలు జరుగుతున్న తీరుని తెలుసుకొని మీరు జాగ్రత్తగా ఉండి మీ చుట్టుపక్కల వారిని కూడా చైతన్యవంతం చేయాలని పిలుపునిచ్చారు.కళాశాల మహిళా సాధికారిక విభాగం సమన్వయకర్త పరీసా ఫిర్దోస్ ప్రసంగిస్తూ అమ్మాయిలు ముఖ్యంగా బాల్యవివాహాలు మరియు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ల గురించి తెలుసుకొని ఆ విధమైన సమస్యలకు గురైనప్పుడు కచ్చితంగా పోలీసులకు రిపోర్ట్ చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శక్తి టీం ఏ.ఎస్.ఐ విజయ్ కానిస్టేబుల్ నజీర్ సీటీవో బాల నరసింహులు అధ్యాపకులు జక్కల కిరణ్ పీవో లు జి కోదండరాములు డి నారాయణ సి.దొడ్డ నాగప్ప పిడి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎంఈఓ గా మహమ్మద్ ఇర్షాద్

శుభాకాంక్షలు తెలియజేసిన ఉపాధ్యాయులు

ఎం ఈ ఓ బాధ్యతలు స్వీకరించిన మహమ్మద్ ఇర్షాద్

రాయదుర్గం రూరల్ , సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:

రాయదుర్గం మండలం నూతన ఎంఈఓ 1గా మహమ్మద్ ఇర్షాద్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఎంఈఓ గా పనిచేస్తున నాగమణి పదవి విరమణ చేయడంతో అనంతపురం న్యూ టౌన్‌లో ఎంఈఓగా పనిచేస్తున్న మహమ్మద్ ఇర్షాద్ రాయదుర్గం మండలం ఎంఈఓ గా నియమితులయ్యారు. దీంతో సీఆర్పీలు మండలంలోని ఉపాధ్యాయులు ఎం ఆర్ సి భవనానికి చేరుకొని నూతన ఎంఈఓ ను పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో సమస్యలు నాదృష్టికి తీసుకొని వస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

ఛలో మెడికల్ కాలేజీకి భారీగా వైసీపీ శ్రేణులు

ఆందోళనలో పాల్గొన్న నర్సింగ్ విద్యార్థులు

హిందూపురం సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చలో మెడికల్ కాలేజీ ఆందోళన కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన క్రమంలో హిందూపురం నుంచి ఆ పార్టీ ఇంచార్జ్ దీపిక వేణురెడ్డి ఆధ్వర్యంలో పెనుకొండకు భారీగా పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు. పార్టీ కార్యాలయం వద్ద నర్సింగ్ విద్యార్థినిలు హాజరై మద్దతు పలికారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు వాహనాల్లో పెనుకొండ లో నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాల వద్దకు వెళ్లి ఆందోళనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ షాజీయా భాను, చిలమత్తూరు ఎంపీపీ పురుషోత్తం రెడ్డి మొదలగువారు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చిన్నారుల ఆరోగ్యంపై అవగాహన

ప్రసంగిస్తున్న డాక్టర్ కేశవులు

హిందూపురం సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

శ్రీ సత్య సాయి జిల్లా చిన్న పిల్లల వైద్యుల సమాఖ్య వారి 33 వ "సంకల్ప్ సంపూర్ణ స్వాస్థ్య బడి పిల్లల జాతీయ ఆరోగ్య అవగాహనా కార్యక్రమం స్థానిక కిరికెర లోని ఎల్.ఆర్.జి. పబ్లిక్ పాఠశాల నందు పాఠశాల ప్రిన్సిపాల్ భారతి, ఆధ్వర్యం లో నిర్వహించినట్లు సమాఖ్య అధ్యక్షులు కార్యక్రమం కో ఆర్డినేటర్ హిందూపురం ప్రభుత్వ జిల్లా హాస్పిటల్ విశ్రాంత మెడికల్ సూపరింటెండెంట్, చిన్న పిల్లల వైద్యులు డా. కె. కేశవులు, డా. రామచంద్ర రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లల ఆరోగ్యానికి ఇంటిలో అమ్మ చేసిన ఆహారం మాత్రమే భుజించడం ఉత్తమమని ఆరోగ్యానికి హానికరమైన రంగు ,రుచి ,వాసన ఇచ్చే కెమికల్స్ వున్న ఆహారం, శీతల పానీయాలు, అధిక మోతాదులో షుగర్ కలిపివున్న పళ్ళ రసాలు(పండ్లు తినాలి) అధిక క్రొవ్వు ,ఉప్పు ,తీపి వున్న జంక్ ఆహారానికి దూరంగా ఉండాలని నిత్యం ఒకగంట వ్యాయామం చేయాలని మొబైల్ ఫోన్ కు దూరంగా (రోజుకు 2 గంటలు మించకుండా)ఉండాలని , రాత్రి 10 గంటలకెల్లా నిద్రకు ఉపక్రమించాలని మానసిక ఆరోగ్యం కొరకు తీసుకోవలసిన జాగ్రత్తలు సమాజాన్ని ఇబ్బంది పెడుతున్న మత్తు మందుల బారిన పడకుండ చురుకుగా వ్యవహరించి దూరంగా ఉండాలని సీజన్లో లభ్య మయ్యే వివిధ రకాలు పండ్లు తినడం మొదలగు విషయాలు సవివరముగా పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించబడినది.

కోనాపురంలో ట్రాన్స్ ఫార్మర్ పగుల గొట్టిన దుండగులు

బ్రహ్మ సముద్రం సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

ట్రాన్స్ఫార్మర్ పగలగొట్టిన దృశ్యం

మండల పరిధిలోని కొనాపురం గ్రాము నందు సోమశేఖర్ వ్యవసాయ తోటయందు గత రాత్రి గుర్తు తెలియని దుండగులు ట్రాన్స్ ఫార్మర్ పగుల గొట్టిన అందులోగల రాగివైరును తస్కరించి వెళ్లి నారు ప్రస్తుతం సోమశేఖర్ వ్యవసాయ తోటయం దు వరినాటానని తనపరిస్తితి ఎమిట కన్నీరు మున్నిరవుతున్నా రు విద్యుత్ అధికారులు స్పందించి తొందరలో ట్రస్ఫా ఫార్మర్ నురైతు సోమశేఖర్ కు అందించి పొలం ఎండకుండా చూడాల నీ రైతు ఆవేదన్ వ్యక్తం చేస్తూ న్నాడు ఇది ఇలావుంటే గత రెండునెలలు నెలల క్రితం సూగెపల్లి గ్రామమునందు త్రాగునీటిబోర్లకు అమర్చిన ట్రాన్స్ ఫార్మర్ ను సైతం దుండగులు పగులగొట్టి రాగి వైర్ తస్కరించి వెళ్లినట్టు సర్పంచ్ వనిత మల్లికార్జున పోలీస్ కు.పిర్యాదు చేయడం జరిగిందికానీంతవరకు దానీపై .ఇంతవరకు ఎలాంటి స్పందన లేదని ఈ రోజు సైతం కొనాపురం రైతు సోమశేఖర్ బ్రహ్మ సముద్రం పోలీసులకు పిర్యాదు చేయడం జరిగింది కానీ సదరు బ్రహ్మ సముద్రం పోలీసులు వాటిపై ఇంతవరకు స్పందించలేదని నిరుద్బాహం వ్యక్త పరుస్తూ న్నారు. వరుసగా ఇలాగే జరిగితే పరిస్తితి ఏమిటి అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ న్నా రు పోలీసులుదృష్టి పెట్టీ రికవర్ చేస్తారా లేదా వేచి చూడాలి .

బ్రహ్మ సముద్రం, చెలిమేపల్లిలో యూరియా పంపిణీ

యూరియా పంపిణీ చేస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

మండల కేంద్రంలో జడ్పిటిసి ప్రభావతమ్మ ఆధ్వర్యంలో యూరియా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు 140 మంది రైతులకు గాను 240 బస్తాల యూరియాను ఒక్కో రైతుకు రెండు బస్తాల చొప్పున పంపిణీ చేశారు అనంతరం చెలిమీపల్లి గ్రామాల యందు రైతు సేవా కేంద్రాల ద్వారా యూరియా పంపిణీ చేయడం జరిగింది. ఈ యూరియా కోసం రైతులు ఎగబడ్డారు.ఒక్కో పాసుపుస్తకానికి ఒక బస్తా యూరియా పంపిణీ చేయడం జరిగింది.రైతులు ఒక బస్తా యూరియా ఇస్తే సరిపోతుందా మిగ తాయూరియా కోసం రైతులు ఎక్కడికి వెళ్లాలని అధికారులను నిలదీశారు.ఒక్కో రైతు 2.3.4.10 .ఎకరాలలో వేరుశనగ .వరి మొక్క జొన్న.తదితర పంటలు సాగు చే సారనీ కనీసం ఒక పాస్ బుక్కుకు 3.4.బస్తాలు యూరియా ఇస్తే గానీ సరిపోదని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో.వ్యవసాయ అధికారులు ఏవో గోపాల్. కూటమి ప్రభుత్వ నాయకులు. అగ్రికల్చర్ అసిస్టెంట్లు వెంకట రమణ.భార్గవ్ రైతులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీల పరిరక్షణ మన అందరి బాధ్యత -వైకాపా నేతల పిలుపు

పెనుకొండకు తరలివెళుతున్న వైకాపా నేతలు

లేపాక్షి, సెప్టెంబర్ 19 తర్వాతవార్త

ఆంధ్ర రాష్ట్రంలో వైద్య కళాశాలలను ప్రైవేటు పరం చేయడాన్ని నిరసిస్తూ లేపాక్షి మండలం నుండి వందలాది మంది వైకాపా నేతలు కార్యకర్తలు పెనుకొండకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కన్వీనర్ నిస్సార్అహ్మద్, మండల ఉపాధ్యక్షుడు అంజన్‌రెడ్డి మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ పాలనలో 17 మెడికల్ కళాశాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. కళాశాలలన్నీ నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. ఈ పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం భవన నిర్మాణాలను పూర్తి చేసి వైద్య కళాశాలలను ప్రారంభించడం పోయే ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్పడం ఏంటని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా చలో మెడికల్ కాలేజీలు కార్యక్రమం లో భాగంగా పెనుకొండ మెడికల్ కళాశాలకు వందలాదిమంది వైకాపా నేతలు, కార్యకర్తలు తరలివెళ్లి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి మండల వైకాపా నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పిల్లల ఆరోగ్యం, గర్భిణీ స్త్రీల పోషణ, శిశు సంరక్షణపై పురుషుల పాత్ర

బెలుగుప్ప, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

మాసోత్సవాల సందర్భంగా అవగాహన కల్పిస్తున్న దృశ్యం

థీమ్ పురుషుల భాగస్వామ్యం పిల్లల ఆరోగ్యం, గర్భిణీ స్త్రీల పోషణ, శిశు సంరక్షణ ఇది కేవలం మహిళల బాధ్యతలు మాత్రమే కాదు. పురుషులు కూడా భాగస్వాములవ్వాలని డాక్టర్ కార్తీక్ కుమార్ రెడ్డి, సిహెచ్క్ష పద్మావతి, పిహెచ్ఎన్ తేజలకల సూపర్యూజర్ వెంకటరమణ సిడిపిఓ రామ దేవిలు తెలియజేశారు. అంగన్వాడి వర్కర్స్ శుక్రవారం గంగవరం గ్రామము గంగవరం-1 సెంటరులో పోషణ మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. పురుషులు చేయగల ముఖ్యమైన పాత్రలు వివరించారు. శిశు సంరక్షణలో సహకారం, తండ్రిగా పిల్లల ఆహారం, నిద్ర, ఆరోగ్యం పై శ్రద్ధ, గర్భిణీ స్త్రీలకు పోషకాహార సహాయం, ఆరోగ్యకరమైన ఆహారం సిద్ధం చేయడం, సమయానికి తీసుకునేలా చూడడం, ఆరోగ్య సేవలకు తోడ్పాటు తదితరాలు వివరించారు.

మొరాయిస్తున్న సర్వర్...ఇక్కట్లలో కార్డు వినియోగదారులు

గుత్తి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

సర్వర్ మొరాయిస్తున్న దృశ్యం

గుత్తి మున్సిపాలిటీ మరియు గ్రామీణ ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ సాంకేతిక సమస్య కారణంగా ఇబ్బందులు నెలకొంటున్నాయి. వివరాలు ఇలా ఉన్నాయి పట్టణ గ్రామీణ, ప్రాంతాల్లో 24,910 రేషన్ కార్డులు ఉన్నాయి. 57 రేషన్ షాపులు ఉన్నాయి. అయితే క్లస్టర్‌వారీగా, రేషన్ కార్డుల పంపిణీని, వార్డు, గ్రామ సచివాలయ విఆర్ఒల ద్వారా పంపిణీ చేస్తున్నారు. అయితే సాంకేతిక సమస్య పూర్తిగా ఉత్పన్నం కావడంతో ఇప్పటిదాకా కేవలం 30నుండి 40శాతంమేర మాత్రమే పంపిణీ జరిగింది.. కార్డులు అధికంగా ఉన్న రేషన్ కార్డుల పరిధిలో సిబ్బంది కొరత కారణంగా ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. అవినీతికి ఆస్కారం లేకుండా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్డుల పంపిణీని చేపట్టింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు. ఈ వ్యవహారంపై సిఎస్‌డిటి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ, సర్వర్ సమస్య వ్యవహారాన్ని, సిబ్బంది కొరత ఉన్న చోట్ల అదనంగా సిబ్బంది ఏర్పాటు చేసేందుకు అధికారుల దృష్టికి తీసుకెళతామన్నారు.

తల్లి మరణంతో అనాధలైన చిన్నారులు

-నా అనేవారు ఎవరూ లేరు -అంత్యక్రియలకు ఇరుగుపొరుగువారు

చందా -ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు విజ్ఞప్తి

చిలమత్తూరు, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

మృతి చెందిన అన్నపూర్ణమ్మ వద్ద కూర్చున్న చిన్నారులు

చిలమత్తూరులో కేవలం వితంతు ఫించన్‌తో పాటు పాచిపనిచేసుకుంటూ బ్రతికే అన్నపూర్ణమ్మ (35) అనే మహిళఅనారోగ్యంతో శుక్రవారం సాయంత్రం మృతి చెందింది. తల్లి మరణంతో కుమారుడు గౌతమ్ (12), కుమార్తె పండు (9) అనాధలుగా మారి తల్లి మృతి చెందిందన్న విషయాన్ని తెలుసుకోలేనంతగా వున్న ఆ చిన్నారుల బాధ హృదయ విదారకరం. గత పది సంవత్సరాల క్రింత బండలు కొట్టుకుని జీవనో పాధి కొనసాగిస్తున్న భర్త చనిపోవడం, తరువాత తల్లి అన్నపూర్ణమ్మ తన ఇద్దరు పిల్లలను నెలనెలా వచ్చే ఫించన్‌తో చదివించుకుంటూ సంరక్షించుకుంటోంది. ఉన్న ఫలంగా అనారోగ్యానికి గురైన అన్నపూర్ణమ్మ వైద్యం చేయించుకోలేని స్థితిలో మృతి చెందడం వర్ణనాతీతం. తండ్రి లేక నా అనే సమీప బంధువులు వున్న వారు చూడక తీవ్రఆర్థికంగాచితికిన అన్నపూర్ణమ్మ కుటుంబం పడిన బాధలు చెప్పుకోలేనివి, తీరా అమ్మ పలకడంలేదని ఇంటి పక్కన వున్న వారికి చిన్నారులు తెలపగా వారు వెళ్లి చూడగా అప్పటికే ఆమె మృతి చెంది వుండడం ఆ విషయం పిల్లలకు చెప్పినా వారు అర్థం చేసుకోలేకపోవడం ఇలాంటి సందిగ్ధ పరిస్థితి నెలకొంది. అక్కడే ఆబస్తీలో వున్న విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షులు సతీష్ అనేయువకుడు జరిగినవిషయాన్ని ప్రభాతవార్తకు ఫోన్‌చేసి తెలిపారు. అంత్యక్రియలకుకూడా డబ్బులు లేని దీనస్థితిలో వున్న ఆ చిన్నారుల బాధను చూసి ఇరుపొరుగు వారితో సతీష్ మరికొంత మంది యువకులు ఇంటింటా తిరుగుతూ చందాలు ప్రోగు చేశారు. ప్రభాతవార్త విషయాన్ని పూర్తిగా నూతనంగా ఎన్నికైన వడ్డెర కార్పోరేషన్ డైరెక్టర్ శ్రీదేవికి ఫోన్ ద్వారా సమాచారం అందించగా ఆమె సంఘటనా స్థలానికి చేరుకుని తనవంతుగా 15 వేల రూపాయలను అంత్యక్రియలకు అందచేస్తూ ఎమ్మెల్యే బాలకృష్ణ కార్యాలయానికి ఫోన్‌చేసి అనాధలైనపిల్లల వివరాలసమాచారాన్ని చేరవేసింది. ఎన్‌టిఆర్ ట్రస్ట్ తరుపున పిల్లల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేస్తూ చిన్నారులతో తామున్నామని ఆధైర్యపడవద్దని పోషణ, సంరక్షణ, విద్య, వసతి కల్పించే బాధ్యత తీసుకుంటామని ఆ చిన్నారులకు భరోసా ఇచ్చారు. వడ్డెర కార్పోరేషన్ డైరెక్టర్ శ్రీదేవి స్పందించిన తీరును ఇంకా మానవత్వం బ్రతికే వుందని సూచికగా చెప్పవచ్చు. ఇదే విషయాన్ని సోషల్ మీడియా వేదికగా సతీష్ చేసిన పోస్టులకు మరికొంత మంది మానవతావాదాలు ఫోన్ పే ద్వారా ఆర్థిక సాయం చేస్తున్నారు. ఏది ఏమైనా తల్లిని కోల్పోయి అనాధలైన ఇద్దరు చిన్నారులను ప్రభుత్వం అదుకుని సంరక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం చేస్తున్న వడ్డెర కార్పోరేషన్ డైరెక్టర్ శ్రీదేవి

వైఎస్సార్‌సీపీ నాయకుడు సుధాకర్‌కు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

-ఎంపీటీసీను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన వై.విశ్వేశ్వరరెడ్డి

సుధాకర్ భౌతికకాయంవద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

మండల పరిధిలోని మోపిడి గ్రామానికి చెందిన ఎంపీటీసీ సభ్యురాలు సుంకమ్మ భర్త, అనారోగ్యంతో మృతి చెందిన తలారి సుధాకర్ భౌతిక కాయానికి శుక్రవారం మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి నివాళులర్పించారు. ఉదయాన్నే గ్రామానికి వెళ్లిన ఆయన భౌతిక కాయంపై పూలమాలవేసి నివాళులర్పించి మృతుని భార్య ఎంపీటీసీ సభ్యురాలు సుంకమ్మ, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రదాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోపిడి సర్పంచ్ సిద్దప్ప, పార్టీ మండల సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న, ఎస్టీ సెల్ అధ్యక్షులు గోవింద నాయక్, స్థానిక నాయకులు ఓబయ్య తదితరులు ఉన్నారు.

21, 22 తేదీల్లో ఉరవకొండలో సెపక్‌తక్రా రాష్ట్రస్థాయి పోటీలు

-పగలుతోపాటు రాత్రిళ్ళు ఫ్లడ్ లైట్ల వెలుతురులో పోటీల నిర్వహణ



ఎస్.కె.రిక్రియేషన్ క్లబ్ తరపున సెపక్ తక్రా క్రీడాకారులకు క్రీడా దుస్తులు, మెమోంటోలు సమకూర్చిన దృశ్యం

ఉరవకొండ, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలోని జిల్లా పరిషత్ సెంట్రల్ ఉన్నత పాఠశాల, ఆర్డీటీ ఫీల్డు కార్యాలయం మైదానాల్లో ఈనెల 21, 22 తేదీల్లో జూనియర్ బాలబాలికల సెపక్ తక్రా రాష్ట్రస్థాయి పోటీలు జరుగుతాయని జిల్లా సెపక్ తక్రా అసోసియేషన్ ఛైర్మెన్ సప్తగిరి మల్లికార్జున, అధ్యక్షులు ఎం.ఎస్.షాహీన్ శుక్రవారం తెలిపారు. ఈ పోటీల్లో రాష్ట్రంలోని 26 జిల్లాల నుండి బాలబాలికల జట్లు పాల్గొంటున్నాయన్నారు. ఇక్కడ పోటీల అనంతరం ఎంపికైన రాష్ట్ర జట్లు ఉత్తరాఖండ్‌లో వచ్చేనెలలో జరిగే జాతీయస్థాయి జూనియర్ బాలబాలికల సెపక్‌తక్రా పోటీల్లో రాష్ట్రం తరపున పాల్గొంటాయన్నారు. క్రీడాకారులకు సంఘం ఛైర్మెన్ సప్తగిరి మల్లికార్జున, అధ్యక్షులు ఎం.ఎస్.షాహీన్, జిల్లా పరిషత్ సెంట్రల్ ఉన్నత పాఠశాల హెచ్ఎం రాజేశ్వరి భోజన వసతి ఏర్పాటు చేస్తున్నారన్నారు. అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీనివాసులు, ఆర్గనైజర్లు చందా మారుతి ప్రసాద్, పుల్లా రాఘవేంద్ర మాట్లాడుతూ పోటీలు ముందుగా నాక్ అవుట్ కం లీగ్ పద్ధతిలో నిర్వహించడం జరుగుతోందని రాత్రిపూట కూడా ఫ్లడ్ లైట్ల వెలుతురులోనూ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

క్రీడా దుస్తులు, మెమోంటోలు, కప్పులు అందించిన ఎస్.కె.ఆర్ క్లబ్ : పోటీల్లో పాల్గొనే జిల్లా జట్లకు, గెలుపొందినటువంటి క్రీడాకారులకు క్రీడా దుస్తులు, మెమోంటోలు, షీల్డులు, కప్పులను పట్టణంలోని ఎస్.కె రిక్రియేషన్ క్లబ్ సమకూరుస్తోందని వారు తెలిపారు. శుక్రవారం ఎస్.కె.ఆర్ క్లబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షులు ఎం.ఎర్రిస్వామినాయుడు, కార్యదర్శి సి.రవీంద్రనాథ్ వాటిని సెపక్ తక్రా అసోసియేషన్ అధ్యక్షులు ఎం.ఎస్.షాహీన్‌కు అప్పగించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు బి.లక్ష్మినారాయణ, ఎస్.కె.ఆర్ క్లబ్ సభ్యులు శ్యామ్‌రావు, డి.కె.ప్రసాద్, బొజ్జన్న తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ పై విద్యార్థి దాడి

డిప్యూటీ డిఇఓ శ్రీనివాసులు విచారణ

శెట్టూరు, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శె ట్టూరులో ఏపీ మోడల్ స్కూల్లో పదో తరగతి విద్యార్థి ప్రిన్సిపల్ శ్రీరాములుపై దాడి చేశాడు ప్రిన్సిపల్ శ్రీరాములు విద్యార్థి స్కూల్ డ్రెస్ వేసుకు రాలేదని మందలించడంతో కోపోద్రిక్తుడై విద్యార్థి ప్రిన్సిపల్ పై చేయి చేసుకున్నాడు. ఉపాధ్యాయులు విద్యార్థిని పాఠశాల నుంచి బయటకు పంపించారు. ఘటనపై డిప్యూటీ దీనివీ శ్రీనివాసులు కళ్యాణదుర్గం డిఎస్పి పాఠశాలలో విచారణ చేపట్టారు.

ఘనంగా పోషణ మాసోత్సవాలు

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఐసీడీఎస్ అధికారులు

కంబదూరు , సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

కంబదూరు మండల పరిధి లోని, అండేపల్లి ,పాళ్ళూరు అంగన్వాడీ కేంద్రాల పరిధిలో ఐసీడీఎస్ అధికారులు పోషణ మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పౌష్టికాహారం స్టాల్ ను ఏర్పాటు చేసి గర్భిణీలు , బాలింతలు, చిన్నారులు ఎలాంటి ఆహారం తీసుకోవాలో అవగాహన కల్పించారు. అంగన్వాడి కేంద్రంలో తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి పిల్లలకు ఎత్తు, బరువు కొలమానాలు వేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు పద్మజ ,సుశీలమ్మ అంగన్వాడీ టీచర్లు పద్మ , నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

##

పి.యాలేరు యూరియా పంపిణీ

రైతులకు యూరియా పంపిణీ చేస్తున్న అధికారులు

ఆత్మకూరు సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

మండల పరిధిలోని పి.యాలేరు గ్రామంలో గల రైతు సేవా కేంద్రంలో శు క్రవారం అగ్రికల్చర్ అసిస్టెంట్ అధికారి నరసింహ,తెదేపా నాయకులు రైతులకు యూరియా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతుకు యూరియా,మరియు ఇతర మందులు కొరత లేకుండా చూస్తామన్నారు.ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.యూరియా పంపిణీ చేసినందుకు స్థానిక రైతులు హర్షంవ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు,సచివాలయ సిబ్బంది,రైతులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని పెన్‌డౌన్ చేసిన దస్తావేజు లేఖరులు

వినతిపత్రం అందచేస్తున్న దస్తావేజు లేఖరులు

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

రిజిస్ట్రేషన్ శాఖలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పట్టణంలోని దస్తావేజు లేఖరులు శుక్రవారం పెన్‌డౌన్ చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం పిలుపు మేరకు ఈ నెల 19. 20 తేదీల్లో పెన్‌డౌన్ చేసి నిరసన తెలిపేందుకు నిర్ణయించడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రిజిస్ట్రేషన్ అండ్ స్టాంపులు శాఖలో ప్రవేశపెట్టిన కొన్ని విధానాల వలన అనగా పిడిఇ సమయంలో కక్షిదారులను ఆధార్ ఓటిపి మరియు మొబైల్ వెరిఫికేషన్ ఓటిపి లు అడుగుట, ఆన్‌లైన్‌లో దస్తావేజు ఎడిటింగ్ ఆప్షన్ తీసివేయుట, పిడిఇ చేయుట, స్లాటు బుకింగ్ వగైరా సమస్యలు వలన దస్తావేజు తయారీ జటిలమై తీవ్ర జాప్యం జరుగుతోందన్నారు. దీంతో కక్షిదారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, లేఖరులు విలువైన సమయాన్ని వృధా చేసుకొని ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయమై డిపార్ట్మెంట్ వారికి ఎన్నిసార్లు తెలియజేసినా పరిష్కరించలేదన్నారు. ఈ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నెల్లూరు జిల్లా దస్తావేజు లేఖరుల సంఘం వారు నిరవధికంగా పెన్‌డౌన్ చేసి నిరసనలు తెలుపుతున్నారని వారికి సంఘీభావంగా రెండు రోజుల పాటు పెన్‌డౌన్ చేసి నిరసన తెలుపుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దస్తావేజు లేఖరులు టి.వి. కొండయ్య, సయ్యద్ వలిబాషా, అక్రమ్, గడ్డం రవికుమార్, బాషా, సిఎండి.రఫీ, బాలరాజు, ఖాదర్, రమణ, చందు, చంద్రశేఖర్‌రావు, సహాయకులు, కంప్యూటర్ ఆపరేటర్లు, సహాయకులు పాల్గొన్నారు.

ఆర్డీటి సంస్థకు ఎఫ్‌సిఆర్‌ఏను రెన్యువల్ చేయాలి

కార్యక్రమంలో పాల్గొన్న దృశ్యం

అమడగూరు. సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

ఆర్డీటి సంస్థకు ఎఫ్‌సిఆర్‌ఏను రెన్యువల్ చేయాలని చీకిరేవుల పల్లి పంచాయితీ సర్పంచు రాజు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వానికి తీర్మానం లేఖ పంపారు. ఈ సందర్భంగా సర్పంచు రాజు, సురేంద్రరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో గత 50 సంవత్సరాల నుండి ఆర్డీటి సంస్థ అన్ని నిరుపేద వర్గాలకు కల్పవృక్షంగా మారి విద్య, వైద్యం, గృహ నిర్మాణం, మహిళల ఆర్థిక అభివృద్ధిలో, జిల్లాలో చెరువులు, చెక్ డ్యాంలు, గ్రామాలలో వాటర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయడం, రైతులకు పాడి పశువులు సబ్సిడిలో అందచేయడం, లాండ్ డెవలప్మెంట్ చేయడం ఇలా అనేక అభివృద్ధి పనులు చేస్తోందని కొనియాడారు. కానీ ఆర్డీటి సంస్థకు విదేశాల నుండి వచ్చే ఫండ్స్ యొక్క ఖాతా ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ అకౌంట్‌ను కేంద్ర ప్రభుత్వం రెన్యువల్ చేయలేదని దీని వల్ల కరువు ప్రాంతమైన జిల్లా ప్రజలకు తీవ్రనష్టం జరుగుతుందని, కావున కేంద్ర ప్రభుత్వానికి మా పంచాయితీ నుండి సంస్థ యొక్క ఎఫ్‌సిఆర్‌ఏ ఖాతాను రెన్యువల్ చేయడానికి కేంద్రమంత్రి అమిత్‌షా తీర్మానం లేఖను పంపుతున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్ప ంచు పేట.గంగ, వార్డ్ మెంబర్ లక్ష్మీదేవి, వెంకటేష్, సేవ్ ఆర్డీటి నాయకులు సురేష్, రెడ్డెప్ప, రమణ, మారెప్ప, నరేష్, అరుణ, అనిత, ఓబులమ్మ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

శ్రీరంగనాథస్వామి దేవస్థానం హుండీల లెక్కింపు

హుండీ మొత్తాన్ని లెక్కిస్తున్న దృశ్యం

తాడిపత్రిరూరల్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

తాడిపత్రి మండలం ఆలూరు కోనలో వెలసిన శ్రీరంగనాథస్వామి దేవస్థానానికి సంబంధించిన శాశ్వత హుండీలను శుక్రవారం లెక్కించారు. అనంతపురం డివిజన్ దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ ఎం.వన్నూరుస్వామి, ఆలయ ఇఒ సి.రామాంజనేయులు పర్యవేక్షణలో హుండీలను లెక్కించారు. ఈ ఏడాది మార్చి 18 నుండి ఈ నెల 19వతేదీ వరకు భక్తులు స్వామివారికి కానుకల రూపంలో సమర్పించిన హుండీలను లెక్కించగా మొత్తం 11,96,341 రూపాయల ఆదాయం సమకూరింది. ఈ కార్యక్రమంలో ఓగేటి రంగనాయకులు, ఆలూరు గ్రామ పెద్ద తిరుపాల్‌రెడ్డి, అర్చకులు బి.సుబ్బారావు, బ్యాంక్ ఆఫ్ బరోడా సిబ్బంది, పోలీసు సిబ్బంది, ఆలూరు గ్రామ ప్రజలు, ఆలయ సిబ్బంది కాశీ, తదితరులు పాల్గొన్నారు.

మండలంలో కొనసాగుతున్న రాష్ట్రీయ పోషణ మాస కార్యక్రమం

కార్యక్రమంలో పాల్గొన్న దృశ్యం

యాడికి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

మండలంలోని చందన లక్షుంపల్లి గ్రామ సచివాలయ ఆవరణలో శుక్రవారం వైద్యులు అప్పయ్య, సిడిపిఓ సాజిదాబేగం ఆధ్వర్యంలో రాష్ట్రీయ పోషణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ సాజిదాబేగం, వైద్యులు అప్పయ్య మాట్లాడుతూ స్థూలకాయం నివారణకు, చక్కెర, నూనె వినియోగం తగ్గించాలనీ, బాల్య దశ సంరక్షణ, విద్య, శిశు, చిన్నపిల్లల ఆహారపు అలవాట్లు పురుషుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, స్థానికానికి మద్దతు, గ్రామీణ శక్తికి మార్గం పోషణకు బలమైన పునాది సమన్వయ చర్యలు, డిజిటలీకరణ ద్వారా సమగ్ర పోషణ బలమైన అడుగు అని తదితర అనేక విషయాలను ప్రజలకు విషదీకరించారు. ఆరోగ్యవంతమైన మహిళ శక్తివంతమైన కుటుంబానికి పునాది అని, నెల రోజులు జరిగే ఈ కార్యక్రమానికి క్యాలెండర్ ప్రకారం ప్రతిరోజు ఒక పని చొప్పున చేస్తూ ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు అప్పయ్య, వైద్య సిబ్బంది షబ్బీర్, షాహిదాబేగం. అంగన్‌వాడి సూపర్‌వైజర్ షంషాద్‌బేగం, అంగన్‌వాడి కార్యకర్తలు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం

అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అమడగూరు, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

అమడగూరు మండలం చీకిరేవులపల్లి గ్రామ సచివాలయంలో శుక్రవారం స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధాని నరేంద్రమోడీ జన్మదినం సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయు క్తంగా ఈ కార్యక్రమం చేపట్టాయి. ముఖ్యంగా మహిళలకు అన్ని రకాల పరీక్షలు చేస్తారని వైద్యాధికారి డాక్టర్ అపర్ణ తెలిపారు. గర్భవతులకు, బాలింతలకు, కిషోర బాలికలకు, వయో వృద్ధులకు అన్ని రకాల పరీక్షలు చేస్తారన్నారు. కార్యక్రమం ఈ నెల 17వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు అన్ని సచివాలయాల్లో జరుగుతుందన్నారు. పోషణ్ అభియాన్ గురించి, అంగన్‌వాడి సూపర్ వైజర్ గంగాదేవి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ అపర్ణ, సిహెచ్ఓ పక్రుద్దీన్, సూపర్‌వైజర్ ఇర్ఫాన్‌బాష, సిహెచ్ఓ, ఎంఎల్‌సిహెచ్ కార్తీక్‌రెడ్డి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ గంగాదేవి, సర్పంచు సురేందర్‌రెడ్డి, ప్రజలు అధికారులు, ఆసుపత్రి సిబ్బంది, మంజుల, మమతా జాంభృతి, ప్యారి, ఈశ్వరమ్మ, హాసిన, అంగన్‌వాడి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో శ్రీకాళికాదేవి

శ్రీకాళికాదేవి అమ్మవారిని అలంకరించిన దృశ్యం

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని వడ్లపాలెంలో వెలసిన శ్రీకాళికాదేవి అమ్మవారు శుక్రవారం ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అర్చకులు వీరబ్రహ్మం ఆచార్యులు అమ్మవారికి సుప్రభాతసేవ, పంచామృత భిషేకాలు, ప్రత్యేక పుష్పాలంకరణ, మహా మంగళహారతి, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు ఆలయానికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. అనంతరం హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

మాజీ సిఎం జగన్‌ను కలిసిన రమేష్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

తాడేపల్లి వైఎస్ఆర్‌సిపి కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని శుక్రవారం ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. వైఎస్ జగన్‌ను కలిసిన వారిలో వైసిపి సీనియర్ నాయకుడు ఆలూరు రమేశ్వరరెడ్డి వున్నారు.

గర్భవతులకు పండ్లు,నబ్రెడ్లు పంపిణీ

పెద్దపప్పూరు, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న సేవా పక్వాడ 2025 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పెద్దపప్పూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు ముచ్చుకోట వై.శివయ్య ఆధ్వర్యంలో వైద్యపరీక్షల కోసం వచ్చిన మహిళలు, చిన్న పిల్లలు, గర్భవతులకు, బాలింతలకు బ్రెడ్లు, పండ్లను మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రీతి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మైదుకూరు ఆంజనేయులు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ బి.విజయ కుమారి, భారతీయ జనతా పార్టీ తాడిపత్రి పట్టణ అధ్యక్షుడు చెన్నా రంగనాయకులు, ఓబిరెడ్డి, ఈశ్వర్ రాజు, వెంకటరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

5వ రోజు కొనసాగిన రిలే నిరాహారదీక్ష

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ పవర్ జాక్ పిలుపు మేరకు అనంతపురంలోని ఏపిఎస్‌పిడిఎల్ ఎస్ఇ కార్యాలయం ముందు 5వ రోజు రిలే నిరాహార దీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, హర్షస్వామి, యు.రమేష్, రామాంజనేయులు, గోపాల్, పుట్లూరు నాగార్జున, అమర్నాథ్‌రెడ్డి, పావురాల శీనయ్య, కత్తెరమల నజీర్, వెంకటేష్‌రెడ్డి, ఉపేంద్ర, బాబా, ప్రకాష్‌రెడ్డి, రఫి, మురళి, కుళ్లాయప్ప, కృష్ణమనాయుడు, మహిళా కార్మికులు పాల్గొన్నారు.

కుల గణన సర్వేలో కురుబ అని రాయాలని కె. మోహన్ విజ్ఞప్తి

కె. మోహన్

బళ్లారి, సెప్టెంబర్ 19(ప్రభాతవార్త): రాష్ట్రంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న కుల గణన సర్వే సందర్భంగా కులం కాలమ్‌లో కురుబ పేరును స్పష్టంగా నమోదు చేయాలని జిల్లా కురుబ సంఘం ప్రధాన కార్యదర్శి కె. మోహన్ కురుబ సమాజం ప్రజలకుపిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కుల సర్వే సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 7, 2025 వరకు జరుగుతుందని, కురుబ సమాజ సభ్యులందరూ సర్వేయర్లకు తమ కులం ఖికురుబఖి అని తెలియజేయడానికి ముందుకు రావాలని కె. మోహన్ ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. విద్య, ఉపాధి, రాజకీయ మరియు సామాజిక హక్కులను పొందేందుకు సమాజం యొక్క మొత్తం బలాన్ని ఏకీకృత పద్ధతిలో నమోదు చేయాలన్నారు. సర్వేలో తప్పులు జరగకుండా అందరూ జాగ్రత్తగా వ్యవహరించాలి. కురుబ సమాజం యొక్క సాంస్కృతిక, సామాజిక మరియు ఆర్థిక హక్కులను పొందేందుకు ఈ సర్వే ముఖ్యమని ఆయన అన్నారు. కురుబ సమాజానికి చెందిన వారైనా కాదో సమాజంలోని ప్రతి ఒక్కరూ సర్వేయర్లకు ఖచ్చితంగా నమోదు చేయాలి. ఇది సమాజ బలోపేతం కోసం ఒక ముఖ్యమైన అడుగు అవుతుంది. కుల కాలమ్ నంబర్: 9, కుల కోడ్ నంబర్ తి0809 ని నమోదు చేయడం తప్పనిసరి.

సిఐ సత్యబాబుకు ఎస్‌పి ప్రశంస

- పలు చోరీ కేసుల్లో నిందితులను గుర్తించిన పుట్లూరు పోలీసులు

ఎస్‌పి చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న సిఐ సత్యబాబు

పుట్లూరు, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

ఇటీవల మండలంలో జరిగిన చైన్ స్నాచింగ్‌పై పుట్లూరు సర్కిల్ ఇన్‌స్పె క్టర్ సత్యబాబు, సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి ఇద్దరు అంతర్‌రాష్ట్ర దొంగలను అరెస్ట్ చేశారు. కంబదూర్ మండల కేంద్రానికి చెందిన జశ్వంత్, భోగంరాజు ఇద్దరూ క్రికెట్ బెట్టింగ్, పేకాట, తదితర వ్యసనాలకు బానిసలై ఒంటరి మహిళలను టార్గెట్ చేసి వారి మెడలో వున్న బంగారు నగలను ఎత్తుకెళ్ళేవారు. కాగా మండలంలోని కందికాపుల, కోమటికుంట్ల గ్రామాల్లో జరిగిన చైన్ స్నాచింగ్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. వీటిపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు దొంగలను పట్టుకోవడంలో కృషి చేసిన పుట్లూరు సిఐ సత్యబాబు, సిబ్బందిని జిల్లా ఎస్‌పి జగదీష్ అభినందించి ప్రశంసాపత్రాన్ని అందచేశారు.

తాడిపత్రిలో టెన్షన్ ఎక్కడుందబ్బా ? మీరే చెప్పండి : జె.సి

మాట్లాడుతున్న జె.సి

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

తాడిపత్రిలో టెన్షన్ టెన్షన్ అని ప్రజలను భయభ్రాంతులకు గురిచేయొద్దని మున్సిపల్‌ఛైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి కోరారు. టెన్షన్ ఎక్కడుందో చెప్పాలన్నారు. తాడిపత్రి లాంటి అడ్వాన్స్ మున్సిపాలిటీ ఎక్కడుందో చూపించాలన్నారు. ప్రజలు ప్రశాంతంగా పనులు చేసుకుంటున్నారని, అశ్మిత్, పవన్ పరిశ్రమలు తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. సాయిబాబా గుడికి త్వరలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ చోటు దక్కుతుందని జె.సి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు.

ఎమ్మెల్యే నాగేంద్ర కార్యాలయంలో విశ్వకర్మ జయంతి ఆచరన

విశ్వకర్మ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

బళ్లారి, సెప్టెంబర్ 19(ప్రభాతవార్త):

మాజీ మంత్రి, బళ్లారి జిల్లా ఇన్‌చార్జి మంత్రి మరియు గ్రామీణ అసెంబ్లీ నియోజకవర్గ సిట్టింగ్ ఎమ్మెల్యే బి. నాగేంద్ర కార్యాలయంలో విశ్వకర్మ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, మాజీ మంత్రి మరియు సిట్టింగ్ ఎమ్మెల్యే బి. నాగేంద్ర సన్నిహితులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు విశ్వ కర్మ సంఘం నాయకులు పాల్గొని విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా, విశ్వకర్మ మహిళా అధ్యక్షురాలు త్రివేణి పట్టర్, విశ్వకర్మ అభివృద్ధి సంస్థ నామినేటెడ్ డైరెక్టర్ శ్రీధర్ గద్దె చంద్రశేఖర్ ఆచార్, విశ్వకర్మ విద్యా ట్రస్ట్ అధ్యక్షుడు కప్పగల్ చంద్రశేఖర్ ఆచార్, వీరేష్ శిల్పిని ఎమ్మెల్యే కార్యాలయంలో సత్కరించి సత్కరించారు. ఈ సందర్భంగా, బళ్లారి జిల్లా హామీల అధ్యక్షుడు కె.ఇ. చిదానందప్ప, సామాజిక కార్యకర్త, కాంగ్రెస్ నాయకుడు పి.జగన్, పార్టీ నాయకులు కొలగల్ ఎర్రిస్వామి, ఎరగుడి మల్లయ్య, నాగలకరె గోవింద, శ్రీనాథ్, సంగనకల్లు విజయ్ కుమార్, ఏపీఎంసీ సభ్యుడు కుడాన్ సాబ్, ఐఎన్‌టీఈసీ జిల్లా అధ్యక్షుడు రూపనగుడి రామాంజిని, ధనంజయ హమాల్, చాగనూర్ రామకృష్ణ, నరేంద్ర, అథావుల్లా, బి.ఎ. మల్లీశ్వరి, ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వామ్మో...! రోడ్డంతా గుంతల మయం .. ప్రాణాలు పోతున్న

ప్రమాదానికి నిలువెత్తు నిదర్శనం పట్టించుకోని అధికారులు

ప్రధాన రహదారి పై గుంతలు

నార్పల సెప్టెంబర్ 19, ప్రభాతవార్త కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్యక్రమం "గుంతలు లేని రాష్ట్రం" కానీ ఈ కార్యక్రమం నార్పల మండలానికి వర్తించదు అన్నట్టుగా వ్యవహరిస్తున్న అధికారులు. ధర్మవరం టు తాడపత్రి ప్రధాన రహదారి లో నార్పల నుండి కేశేపల్లి గ్రామాని కి వెళ్లే మార్గ మధ్య లో ఎన్నో గుంతలు వలన అవస్థలు పడుతున్న వాహనదా రులు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టి గుంతలు లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ని అభివృద్ధి చేస్తుంటే నార్పల మండలానికి అది వర్తించదు అన్నట్టుగా అధికారులు పట్టనట్టు ఉండటం విశేషం. ప్రమాదం పొంచి ఉన్న తాడపత్రి ప్రధాన రహదారిపై ప్రతిరోజు దాదాపు వేలాది వాహనాలు వెళుతూ ఉంటాయి. నార్పల నుంచి కేశేపల్లి గ్రామానికి వెళ్లే మార్గ మధ్యలో " రోడ్డంతా గుంతల మయం" లా ఉండటం అధికారులకి కనిపించడం లే దా అని వాహనదారు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. గతంలో ఆ మార్గంలో ఉన్న గుంతల వలన అనేక ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఆ ప్రదేశం ప్రమాదాలకు నిలువెత్తు నిదర్శనం ప్రయాణాలు ఎక్కడో మొదలుపెట్టి గమ్య స్థానానికి వెళ్లాలనే వాహన దారులు ఈ రహదారి గుండా వస్తే గుంతలు కనిపించక ఎన్నో యాక్సిడెంట్లు జరిగాయి. ఈ యాక్సిడెంట్ ల ద్వారా ఎంతోమంది ప్రాణాలు పోగొట్టుకుని కుటుంబ సభ్యులకు కడుపుకోశగా మిగిల్చిన సంఘటనలు చాలా ఉన్నాయని అధికారులకు తెలియదా...? ఆ రహదారి లో అధిక గుంతల ద్వారా ఏ వాహనం ఎటు వస్తుందో తెలియక ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని ప్రయాణాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ద్విచక్రవాహనాలు, ఆటోలు, ఆర్టీసీ బస్సులు సైతం గుంతల వలన బోల్తాబడే అవకాశం ఉందని బహిరంగంగా మాట్లాడుకుంటున్నారు. ప్రధాన రహదారిలో ఉన్న గుంతలే అధికారులకు కనపడకపోతే గ్రామాల్లో ఉన్న రోడ్లు ఎలా కనిపిస్తాయి. ఆ రోడ్లమీద ఉన్న గుంతలు బైనాక్లర్ తెచ్చుకుని చూసిన కనిపించవేమో అన్నట్టు స్థానికులు అవహేళనగా చర్చించుకుంటున్నారు. ఈ రహదారిలో యాక్సిడెంట్ల ద్వారా ఇంకా ఎన్నో ప్రాణాలు పోగొట్టుకుంటే తప్ప అధికారులు స్పందించరేమో అన్నట్టు ఉంది .దయచేసి సింగనమల శాసనసభ్యురాలు బండారు శ్రావణి శ్రీ చొరవ తీసుకొని నార్పల నుండి కేసేపల్లి కి వెళ్లే ప్రధాన రహదారిలో ఉన్న ప్రమాదపు గుంతలకు సంబంధిత అధికారులను ఆదేశించి మరమ్మత్తులు చేపించాలని, స్థానిక ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కానుగ విత్తనాలు ఇలా వృథా చేస్తే మొలకెత్తేది ఎప్పుడు..?

వృథాగా పడవేసిన కానుగ విత్తనాలు

నంబులపూలకుంట, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

ఇటీవల కురిసిన వర్షాలు వలన జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా అడవి ప్రాంతంలో చెట్లు అభివృద్ధి కొరకు మండల కేంద్రం నడిబొడ్డు కొండ వద్ద కానుగ విత్తనాలు నాటి కార్యక్రమం చేపట్టడం జరిగింది. కానీ విత్తనాలు నాటడం ఉపాధి సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు కనపడుతోంది. ఎందుకంటే వృథాగా మాత్రం కానుగ విత్తనాలు పారవేయడం, వృథాగా వదిలివేయడం మాత్రం కనపడుతుంది ఈ దృశ్యాన్ని చూస్తే.. తూతూ మంత్రంగా ఉపాధి పనులు చేస్తున్నట్లు కనపడుతున్నదని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అడవుల రక్షణకై విత్తనాలు వృథా చేయకుండా చెట్లు నాటే కార్యక్రమం చేపట్టి మండలానికి ఆకర్షణీయంగా ఉండే నడింబోటికొండ వద్ద ఉపాధి హామీ ద్వారా చెట్లు నాటి కార్యక్రమం చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

.ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన ఎల్లమ్మ స్వామి వీధి కాలనీ దుస్థితి చెరువును తలపిస్తున్న ఎల్లమ్మ స్వామి వీధి

నల్లచెరువు సెప్టెంబర్ 19. ప్రభాతవార్త. చినుకు పడితే వీధి మొత్తం చెరువుల తలపిస్తున్నాయని ఎల్లమ్మ స్వామి వీధిలో నివసిస్తున్న గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు శుక్రవారం కురిసిన వర్షా నికి కారణంగా ఎల్లమ్మ స్వామి వీధి జలమయమై వర్షపు నీటి తో మోకాళ్ళ లోతు నీటితో ఇళ్లల్లోకి వస్తున్నాయని. ఇబ్బందులకు గురవుతున్నామని కాలనీవాసులు శుక్రవారం మండల అభివృద్ధి కార్యాలయం నకు మహిళలు చేరుకొని. ఇంచార్జ్ ఎంపీడీవో రామకృష్ణ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా కాలనీ వాసులు మొరపెట్టుకున్న వివరణ మా కాలకి చాలా రోజుల నుంచి వర్షం పడితే వర్షపు నీరు చెరువుల తలపించిందని మా కాలనీకి వర్షపు నీరు పోయే మార్గం కలి పించాలని చీకట్లో వర్షపు నీటిలో మడుగుల ప్రవహిస్తు న్న నీటిలో అడుగు పెట్టి బయటకు రావాలంటే భయ ఆందోళనకి గురవుతున్నారని పాములు కీటక పురుగులు ఇళ్లలోకి తలపిస్తున్నాయని కాలనీవాసులు తెలిపారు. వర్షపు నీరు వెళ్లే మార్గం పరిష్కరించాలని వారు కోరారు ఇన్చార్జ్ ఎంపీడీవో రామకృష్ణ మాట్లాడుతూ ఏవైతే వర్షపు నీటితో వీధులు అద్వాన స్థితిలో ఉంటే పై అధికారులకు తెలిపి వాటికి పరిష్కారం చేస్తామని తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఉంచండి

- ఎస్పీ మల్లికార్జునరెడ్డి

మాట్లాడుతున్న ఎస్పీ మల్లికార్జునరెడ్డి

ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త : శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విషయాలపై నిఘా ఉంచాలని ఎస్పీ మల్లికార్జునరెడ్డి మహిళా సంరక్షణ అధికారిణీలకు సూచించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఎస్పీ మల్లికార్జునరెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... .సచివా లయ పరిధిలోని గ్రామాలలో ఎప్పటికప్పుడు పర్యటిస్తూ ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలన్నారు. అప్పుడే గ్రామాలలో జరిగే విషయాలు తెలుస్తాయన్నారు. ప్రధానంగా మహిళల సమస్యలు, బాల్యవివాహాలు, గాంబ్లింగ్, ఇల్లీగల్ వ్యవహారాలుపై ఆరా తీయాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అంశాలు ఉంటే తక్షణం తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ సమావేశం మహిళా పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యం కుటుంబం క్షేమం

- జనసైనికుడు సతీష్ కొండబోయిన

మాట్లాడుతున్న డాక్టర్ కమల్ రోహిత్

ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త : మహిళలు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారో ఆ కుటుంబంలో ఆరోగ్యకర వాతావరణం ఉటుందని జనసేన మండల ప్రధాన కార్యదర్శి కొండబోయిన సతీష్ పేర్కొన్నారు. మండలంలోని కొండకమర్ల గ్రామ సచివాలయంలో శుక్రవారం డాక్టర్ కమల్ రోహిత్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సతీష్‌తో పాటు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు సంఘాల శ్రీనివాసులు, హిందూపురం పార్లమెంట్ తెలుగు రైతు మీడియా కోఆర్డినేటర్ డాక్టర్ జాకీర్ అహ్మద్, సీనియర్ నాయకులు బాలక్రిష

04ATP19_04ATP19.qxd 19-09-2025 PM 11:57 Page 1

ఆర్.డి.టి.స్వచ్ఛంధ సంస్థకు యఫ్.సి.ఆర్.ఏ పునరుద్ధరించాలి - కటిక జయరాం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

గత యాభై సంవత్సరాలుగా అనంతపురం జిల్లాలో దళిత, గిరిజన, అణగారిన కులాల అభివృద్ధి కోసం ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ స్థాపించిన ఆర్.డి.టీ సంస్థ జిల్లా గ్రామీణ ప్రాంతాలలో అనేక విప్లవాత్మక మార్పులు తెచ్చిందని జయరాం పేర్కొన్నారు. అయితే నేడు ఆ సంస్థ ఆర్థిక వనరుల లేమితో కొట్టుమిట్టాడుతోందని ఇందుకు కారణం కేవలం కేంద్ర ప్రభుత్వం ఎఫ్.సి.ఆర్.ఏ. రెన్యువల్ చేయకపోవడమేననిఅన్నారు. విదేశీ సహకారంతో వచ్చే నిధులు సద్వినియోగం తదితర అంశాలను కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పర్యవేక్షణలో నడుస్తుందని ఎందువల్ల ఆర్.డి. టి. ఒక క్రిస్టియన్ సంస్థ అందులో మత ప్రచారం జరుగుతున్నట్లుగా అభి యోగాలు వేసి నిధులు దుర్వినియోగానికి పాల్పడినట్లు బూచి చూపించి ఫారిన్ నిధులు ఆపేయడం ఎంతవరకు న్యాయం అన్నారు. ఈ సందర్భంగా భీమ్‌రావ్ యువజన సంఘం అభ్యార్థిస్తు వినతి పత్రాన్ని రాప్తాడు తాశీల్దార్ గారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కటిక జయరా ం, ప్రధాన కార్యదర్శి నాగప్ప,ఉపాధ్యక్షుడు బాల నాగేంద్ర,ఓబులేసు, ముత్యాలు, రమేష్, ఉమా మహేశ్వర తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

సూపర్ వైజర్ పోస్టులకు ఇంటర్వ్యూలు

ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లా వయోజన విద్యాశాఖలో ఖాళీగా ఉన్న రెండు సూపర్ వైజర్ పోస్టు లకు గురువారం సాయ ంత్రం అసిస్టెంట్ కలెక్టర్ ఆధ్వర్య ంలో ఇంటర్వ్యూలు నిర్వహిం చారు. ఈ రెండు పోస్టులకు 21 దరఖా స్తులు వచ్చాయి. దరఖాస్తు పరిశీ లనలో దరఖాస్తులను తిరస్కరిం చారు. మిగిలిన 13 మంది అభ్యర్థులను ఇంట ర్వ్యూలకు ఎంపిక చేసి ఆహ్వా నించడం జరిగింది. అందులో ఒకరు మినహా మిగిలిన 12 మంది ఇంటర్వ్యూ లకు హాజరయ్యారు. ఈ ఇంటర్వ్యూలను అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, గుత్తి డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి మల్లారెడ్డి, వయోజన విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు కలిసి నిర్వహించారు. ఇంటర్వ్యూలో వచ్చిన మార్కులతో పాటు వారి వెయిటేజ్ మార్కులను కలిపి జాబితాను తయారుచే సి రాష్ట్ర కార్యాలయానికి పంపిం చామని ఆ శాఖ డీడీ తెలిపారు. ప్రతిభ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక జరుగుతుందన్నారు.

రాష్ట్రస్థాయి నృత్యపోటలకు ఎంపికైన వికాస్ విద్యార్థి

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

స్థానిక అనంతపురం జిల్లాలో జరిగిన జిల్లా స్థాయి పోటీలు ఈ నెల 9వ తేదిన అశోక్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించారు. ఆ పోటీలలో శ్రీ వికాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ఇందులో వెస్ట్రిన్, జానపదాలలో రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు. ఈ పోటీలలో సుహాన బృందం, మనస్వి బృందం, చిన్మయి శ్రీ బృందం, శశిధర్ బృందం, సోలో విభాగంలో షణ్ముఖ ప్రియ, హేమల్‌సాయి, కార్తిక, అబ్దుల్ రిహాన్, అశ్వక్ అలీఖాన్, ప్రియాంక, సంహిత రెడ్డిలను ఎంపిక చేశారు. పాంశాల కరస్పాండెంట్ యస్.ఎ.జలీల్, విద్యార్థులను, డ్యాన్స్ మాస్టర్ ఆదిను అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతయ్య, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

జె.డి గా బాధ్యలు చేపట్టిన రోజే ఆకస్మిక తనిఖీలు

బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

జె.డి గా శుక్రవారం బాధ్యతలు చేపట్టిన డాక్టర్ ప్రేమ్‌చంద్ జిల్లా కలెక్టర్ ఆనంద్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం బుక్కరాయస ము ద్రం పశువైద్య శాలను ఆకస్మి కం గా తనిఖీచేశారు.ఈ తనిఖిల్లో అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పశువైద్యశాల నుండి చేపడుతున్న కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పశువైద్యశాలలోని రిజిస్టర్‌లను పరిశీలించారు. సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండి సమన్వయంతో పనిచేసి శాఖకు మంచి పేరుతీసుకరావాలని సూసించారు. సిబ్బంది పనితీరుపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏ.వి. రత్నకుమార్ సహాయ సంచాలకులు ప్రాతీయ పశువైద్యశాల, వారితోపాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పశువైద్యశాల్లో రికార్డులను పరిశీలిస్తున్న జెడి డాక్టర్ ప్రేమ్‌చంద్

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి.

అనంతపురం రూరల్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త : అనంత రూరల్ మండలం సోమల దొడ్డి పంచాయతీ పామురాయి గ్రామ సమీపంలో టు వీలర్, లారీ ఢీకొని టూ వీలర్ లో ప్రయాణిస్తున్న కుమార్, భాష అనే ఇద్దరు వ్యక్తులు అక్కడికి అక్కడే మృతి చెందారు. రోడ్డు ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న రూరల్ సీఐ శేఖర్ తన సిబ్బందితో స్పాట్ కు వెళ్లి సంఘటన స్థలాన్ని పరి శీలించి మృతదేహాలను ప్రభుత్వ సరోజన ఆసుపత్రికి తరలించి , ప్రమాదానికి గల కారణాలు తెలుసుకొని , కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుమార్, భాష

ప్రతి ఇంటికీ ఒక మొక్క - ఎంపిడిఓ భాస్కర్

శింగనమల, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగాప్రతినెలా 3వ శనివారం నిర్వహిస్తున్న స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా నేడు మండల వ్యాప్తంగా 12700 మొక్కలు నాటనున్నట్లు ఎంపిడిఓ భాస్కర్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మండల అధికారులు నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. గ్రీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా మండలానికి 12వేల మొక్కలు నాటవల్సి ఉండగా మనము 12700 మొక్కలు నాటే లక్ష్యంగాపెట్టకున్నట్లు అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రవీంధ్రనాథ్‌రెడ్డి, డిప్యూటీ ఎంపిడిఓ విజయ్‌కుమార్, వెలుగు ఏపిఎం ఈశ్వరయ్య, ఎంఈఓ-1 నరసింహరాజు, ఎంఈఓ-2 శివప్రసాద్, ఉపాధిహామీ పథకం ఏపిఓ భాగ్యలక్ష్మి, మండల అధికారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. గ్రీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

కలెక్టర్ చేతుల మీదుగా మెగా జాబ్ మేళా పోస్టర్ల విడుదల

పుట్టపర్తి (కల్చరల్), సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

శ్రీసత్య సాయి జిల్లా లోని మడకశిర లో సెప్టెంబర్ 23న నిర్వహించనున్న మెగా జాబ్ మేళా పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఎ.శామ్ ప్రసాద్ శుక్రవారం విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యా భివృద్ధిసంస్థ ఆధ్వర్యంలో, సుమారు 11 బహుళ జాతీయ కంపెనీలు హాజరు కానున్నట్లు తెలియజేశారు. కావున నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. మంగళవారం ఉదయం 900 గంటలకు మడకశిర లోని ఎస్ వై టి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ నందు ఈ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి బండ్ల హరికృష్ణ మాట్లాడుతూ, ఈ మెగా జాబ్ మేళాలో హెచ్ 1 , హెచ్ ఆర్ సొల్యూషన్స్ , క్రెడిట్ యాక్సెస్, డ్రోగో డ్రోన్స్, పివిఆర్ఐఎన్ఓఎక్స్, ఏసిటి, టాటా ఎలక్ట్రానిక్స్, డీఎస్సీ, కే ఐ ఎం ఎల్, ఎల్ ఎం ఎస్, డాక్టర్ రెడ్డీస్, హుండాయ్ మోటీస్ లాంటి 11 బహుళ జాతీయ కంపెనీలు పాల్గొనుచున్నాయన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో హాజరు అయ్యే నిరుద్యోగ యువతీ,యువకులు విద్యార్హతలు పదవ తరగతి, ఇంటర్, ఐ.టి.ఐ, డిప్లొమా,బి. ఫార్మసీ /ఎం. ఫార్మసీ, నర్సింగ్ / ఏదైనా డిగ్రీ , ఏదైనా బి.టెక్, పి.జి, చదివిన వారు 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల వయసు కలిగిన అభ్యర్థులు అర్హులని,ఈమెగా జాబ్ మేళా లో సెలెక్ట్ అయిన అభ్యర్థులకి నెలకి రూ 10 వేల నుండి 25 వేల వరకు జీతం ఉంటుందని తెలియజేశారు.ఈ ఇంటర్వ్యూలకు హాజరు అయ్యే అభ్యర్థులు ఖచ్చితంగా విద్యార్హత పత్రాలు జిరాక్స్,ఆధార్ కార్డ్,రెండు ఫోటోలతో అర్హత కలిగిన నిరుద్యోగ యువతి,యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు , 9966682246, ఫోన్ నంబర్స్ కు సంప్రదించాలని తెలియజేశారు. అర్హత కలిగిన అభ్యర్థులు https://naipunyam.ap.gov.in/user-registration లో రిజిస్టర్ చేసుకోవాలని తెలియజేశారు.

సమాచార హక్కు చట్టంపై అధికారులకు అవగాహన

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

సర్వే, భూమి రికార్డుల విభాగం జిల్లా అధికారులకు డిప్యూటీ డైరెక్టర్ పి.హరికృష్ణ అధ్యక్షతన వారి యూనియన్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టంపై అధికారులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ రూప్ల నాయక్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి వేణుగోపాల్ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా వేణుగోపాల్ వేదిక మీదకు ఆహ్వానితులను ఆహ్వానించగా డిప్యూటీ డైరెక్టర్ పి.కృష్ణమూర్తి, సమాచార హక్కు చట్టం యొక్క ప్రాధాన్యత గురించి వివరించారు. అనంతరం సమాచార హక్కు పరిరక్షణ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎ.హొన్నూరప్ప మాట్లాడుతూ.. సమాచార హక్కు చట్టం యొక్క ముఖ్య ఉద్దేశం పరిపాలనలో పారదర్శకత అధికారులలో జవాబుదారీతనాన్ని పెంపొందించి అవినీతిని తగ్గించాలని మహత్తర ఆశయంతో భారత పార్లమెంటు 12-10-2005 నుండి చట్టం అమల్లోనికి తీసుకోవడం జరిగిందన్నారు. అనంతరం ఉపాధ్యక్షులు కే.నబి రసూల్ మాట్లాడిన తర్వాత సమావేశానికి హాజరైన అధికారులు అడిగిన అన్ని ప్రశ్నలకు సరైన సమాధా నం చెప్పగా సంతృప్తి చెందిన అధికారులు చివరలో సన్మానించడం జరిగింది. వేణుగోపాల్ వందన సమర్పణతో సమావేశం ముగించారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

యస్వీ డిగ్రీ కళాశాలలో వాణిజ్యోత్సవ్-2k25

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

స్థానిక యస్వీ డిగ్రీ,పిజి కళాశాలలో కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో వాణిజ్యోత్సవ్-2k25 ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి హాజరై మాట్లాడుతూ.. వాణిజ్యం, మేనేజ్‌మెంట్ విద్యార్థుల కోసం కంప్యూటర్ సైన్స్ ప్రాధాన్యం గురించి వివరించారు. అనంతరం విద్యార్థుల ప్రతిభ, నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు మా కళాశాల ఎల్లప్పుడూ విభిన్న అవకాశాలను కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ నుండి మేనేజ్‌మెంట్ విభాగాధిపతి డా.ఎం.ఎస్.ఆర్.అంజనేయులు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన విద్యార్థులు ఎంటర్‌ప్రెన్యూర్స్ అవ్వాలని, స్వయం ఉపాధి ప్రారంభించి ఆర్థికంగా స్వావ లంబన సాధించాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో డా.ఎన్.ఎ.వి. ప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఎల్లప్పుడూ ఇటువంటి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలన్నారు. అనంతరం వివిధ డిగ్రీ కళాశా లల నుండి పాల్గొన్న విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రెజె ంటేషన్, పోస్టర్ ప్రెజెంటేషన్, బిజినెస్ క్విజ్ వంటి పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.టి.శ్రీనివాసులు, ఏవో.శ్రీనాథ్, కామర్స్ అండ్ మేనేజ్మెంట్ హెచ్‌ఓడి టి.నాగలక్ష్మి, ఇతర అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అతిథులను సన్మానిస్తున్న దృశ్యం

డాక్యుమెంట్ రైటర్స్ పెన్‌డౌన్ కార్యక్రమం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

రిజిస్ట్రేషన్ శాఖ దస్తావేజుల రిజిస్ట్రేషన్ సరళీకరణ పేరుతో కార్డ్2.0 తీసుకు వచ్చినది. ఈ 2.0 విధానం రిజిస్ట్రేషన్ చేసుకునే ప్రజలకు క్లిష్టతరంగా మారింది. ఈ విధానం ప్రజల కోరుకున్న విధంగా దస్తావేజులు రాసుకోవ డానికి వీలు లేకుండా ఇబ్బందికరంగా మారింది. రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి పబ్లిక్ డేటా ఎంట్రీ వ్యవస్థను తీసుకువచ్చింది దీంట్లో ప్రతి ఒక్కరికి ఓటిపి విధానం అమలు చేయడం చాలా క్లిష్టతరంగా మారింది. ముఖ్యంగా వయసు మల్లిన వారు రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే ప్రస్తుత విధానం క్లిష్టతరంగా ఉంది అలాగే సమయం కూడా వృధా అవుతుంది, డాక్యుమెంట్ రైటర్స్ అందరూ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా ఈ విధానాన్ని వ్యతిరేకిస్తూ పెన్డౌన్ కార్యక్రమం చేపట్ట డం జరిగింది. ఈనెల 19, 20 తేదీలలో పెన్ డౌన్ కార్యక్రమం అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలోని డాక్యు మెంట్ రైటర్లు రైటర్ సహా యకులు పెన్ డౌన్ చేపట్ట డం జరిగింది. ఈ కార్యక్రమంలో అనం తపురం ఆర్వో, రూరల్ సబ్ రిజిస్టర్ సబ్ రిజిస్టర్ కార్యాలయాల పరిధిలోని రైటర్లు అం దరూ స్వచ్ఛందంగా పెన్డౌన్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా దస్తావేజులు లేఖర్ల సంఘం జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి సుధాకర్ సీనియర్ రైటర్లు బాబా, నూర్ మొహమ్మద్ బద్రి నాగార్జున రెడ్డి హరినాథ్ ఆంజనేయులు జరీద్ తో పాటు దాదాపు 100 మంది రైటర్లు పెన్డౌన్‌లో పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న డాక్యుమెంట్ రైటర్స్

విద్యార్థులకు భూసారపరీక్షలపై అవగాహన కార్యక్రమం

గార్లదిన్నె సెప్టెంబర్ 19ప్రభాతవార్త:

స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రామ్ ను ఏపీ మోడల్ పాఠశాల గార్లదిన్నె నందు నిర్వహించి భూసార పరీక్ష, వాటి లాభాల గురించి విద్యార్థులకు భూసార పరీక్ష కేంద్రం, అనంతపురం నుండి విచ్చేసిన వ్యవసాయ అధికారులు మరియు మండల వ్యవసాయ అధికారులు సంయుక్తంగా అవగాహనకల్పించారు.. శుక్రవారం గార్లదిన్నె మండల కేంద్రంలోని స్థానిక ఏపీ మోడల్ స్కూల్ నందు భూసార పరీక్షలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు..

ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్, భూసార పరీక్ష కేంద్రం ఏఓ శ్రీనాథ్ రెడ్డిలు మాట్లాడుతూ స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రామ్ అనేది కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఏర్పడింది.ఈ టీంలో ప్రిన్సిపల్, సైన్స్ టీచర్, ఆత్మా సిబ్బంది, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త మరియు జిల్లా వ్యవసాయ అధికారి మొదలైన వారు కలిసి టీమ్ గా ఉంటారని పేర్కొన్నారు..ప్రతి మోడల్ స్కూల్కి లక్ష విలువైన భూ సార పరీక్ష మొబైల్ కిట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.అదేవిధంగా భూసార పరీక్ష ఏ ప్రదేశంలో తీయాలి, ఎక్కడ తీయకూడదు, ఎంత లోతులో తీయాలి అనే విషయాలు విద్యార్థులకు తెలియజేశారు. భూసార పరీక్ష పత్రాలు, వాటిలో ఉన్న పోషక విలువలు గురించి విద్యార్థులకు తెలియజే శారు. భూసార పరీక్ష పత్రాల ఆధారంగా ఎరువుల వాడకం చేపడితే రైతులకు పెట్టుబడి తగ్గుతుందన్నారు. అలాగే భూమి ఆరోగ్యం బాగుంటుందని విద్యార్థులు ఈ విషయాన్ని తమ తల్లిదండ్రులకు తెలియజేసి, వా ళ్లకు అవగాహన కల్పించాలని కోరారు... స్కూల్ ప్రాంగణంలో విద్యార్థులతో కలిసి మట్టి నమూ నా తీసి, రైతు వివరాలు ఉంచి భూసార పరీక్ష కేంద్రంకు ఎలా పంపాలి అనే విషయాలు తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీ సతీష్ , సైన్స్ టీచర్ రిజ్వా న, పిఈటీ వెంకటే ష్, ఏఈఓ హరి, ఆత్మా అనురాధ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు భూసారపరీక్షలపై అవగాహన కార్యక్రమం

జిల్లా కేంద్రంలో రేపు షెడ్యూల్డ్ కులాల ఆత్మీయ సమావేశం

ఆత్మకూరు సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

షెడ్యూల్ కులాల ఆత్మీయ సమావేశం జిల్లా కేంద్రమైనా అనంతపురంలోని గీత మందిరంలో ఆదివారం నిర్వహిస్తున్నట్లు అనంతపురం జిల్లా సంయోజక్ నాగేశ్వరరెడ్డి,రాయలసీమ సామాజిక సమరసతా వేదిక సంయోజక్ రవీంద్రరెడ్డి,సత్యసాయి జిల్లా సంయోజక్ వాసుదేవయ్య పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షెడ్యూల్ కులాల ఆత్మీయ సమావేశానికి అనంతపురం,కడప,కర్నూల్ జిల్లాలకు చెందిన షెడ్యూల సభ్యులు పాల్గొంటారన్నారు.తెలుగు రాష్ట్రాలలో షెడ్యూల్ కులాలలో 59 తెగలు ఉన్నాయని,మూడు జిల్లాలలో ఉన్న వారందరికి ఆహ్వానాలు అందిస్తామన్నారు.సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో శ్రీ శృంగేరి విరూపాక్షమఠం శ్రీ విద్యాసృసింహ మహాభారతి మహాస్వామి ఆశీస్సులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశానికి సామాజిక సమరసత సంయోజక్ శ్యాంప్రసాద్,రాష్ట్ర అధ్యక్షులు మన్మధరావు,రాష్ట్ర సహ ప్రాంత ప్రముఖ్ రాజా రామచంద్ర,ఎస్సీ,ఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు గరికి ముక్కు సుబ్బయ్య,హాజరువుతారని,హైకోర్టు న్యాయవాది గంగప్ప ఆధ్యక్షుతన షెడ్యూల్ కులాల ఆత్మీయ సమావేశం జరుగుతుందని తెలియజేశారు.కావున జిల్లాలలోని షెడ్యూల కులాల అన్ని తెగలవారు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని నిర్వహకులు కోరారు.

ఆత్మీయ సమావేశం కార్యనిర్వాహులు

దేశ నిర్మాణంలో యువత పాత్ర ఎంతో కీలకం - జెఎన్‌టియుప విసి సుదర్శన్‌రావు

విద్యార్థులతో విసి సుదర్శన్‌రావు

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

దేశ నిర్మాణంలో యువత పాత్ర ఎంతో కీలకమని జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు పేర్కొన్నారు. జెఎన్‌టియుఏలో ఎన్ఎస్ఎ స్, ప్రీ రిపబ్లిక్‌డే పెరెడ్ క్రాప్‌ను శుక్రవారం నిర్వహి ంచారు. క్యాంపు కార్యక్రమానికి జెఎన్‌టియుఏ విసి సుద్శన్‌రావు హాజరైన జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ నిర్మాణంలో ఎన్ ఎస్ఎస్ ద్వారా అందిస్తున్న సేవలు అభినం దనీయమని పేర్కొన్నారు. విద్యార్థులు జెఎన్‌టియుఏ అనుబంధ వివిధ కళాశాలల నుంచి 60 మందికిపైగా పాల్గొనడం హర్షించ దగ్గ విషయమన్నారు. ప్రతి ఒక్కరు ప్రతిభను కనబర్చాలని ఆయన సూచించారు. హైదరాబాద్ ప్రాంతీయ డైరెక్టరేట్ సహకారంతో జెఎన్‌టియుఏ ఎన్ఎస్ఎస్ సెల్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని కోర్డినేటర్ డా.శారద పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెఎన్‌టియుఏ రిజిస్ట్రార్ కృష్ణయ్య, ఎన్ఎస్ఎస్ హైదరాబాద్‌ప్రాంతీయ డైరెక్టరేట్ ఏడి రామకృష్ణతోపాటు పలువురు పాల్గొన్నారు.

స్పెషల్ కెపాసిటీ బిల్డింగ్ కోర్సును సద్వినియోగం చేసుకోండి

- జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి మంజుళ

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

రెగ్యులర్ ఉద్యోగాలు పొందిన క్రీడా కారులు స్పెషల్ కెపాసిటీ బిల్డింగ్ కోర్సు-2025-26 కోర్సును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ఎన్ఎం.మంజుళ పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంలో స్పోర్ట్స్ కోటాలో నియామకం పొందిన రెగ్యులర్ ఉద్యోగులతోపాటు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గెలుపొందిన, పాల్గొన్న క్రీడా కారుల కోసం డిప్యూటీ డైరెక్టర్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండికా ఈ కోర్సును ప్రవేశ పెట్టిందన్నారు. ఈ పోటీలలో గుర్తింపు పొందిన క్రీడా కారుల కోసం ఈ కోర్సుకు సంబంధించిన నోటిఫికేషన్ జారీ అయిందన్నారు. ఈ కోచింగ్ స్పోర్ట్స్ కోర్సు డిప్లమోకి సమానమని పేర్కొన్నారు. అర్హత కల్గిన క్రీడాకారులు సెప్టెంబర్ 25లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు.

థాంక్యూ ఎమ్మెల్యే సాబ్

- నార్త్ కెనాల్‌కు నీరు విడుదల
- ముందస్తు ప్రణాళికతో 9వ నెలలోనే నీటిని విడుదల చేసిన ఘనత - ఇది ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి మార్క్

నీటిని విడుదల చేస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ఆదేశాల మేరకు పిఏబిఆర్ నుండి నార్త్ కెనాల్‌కు 150 క్యూసెక్కుల మేర నీటిని నార్త్ కెనాల్ చైర్మన్ కే. రాజారెడ్డి గేటు ఎత్తి నీటిని విడుదల చేశారు. గడిచిన ఐదు సంవత్సరాల కన్న ముందస్తుగా 9వ నెలలోనే నీటిని విడుదల చేసిన ఘనత ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డికే దక్కుతుందని థాంక్యూ ఎమ్మెల్యే సాబ్ అంటూ రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పౌష్టికాహార మాసోత్సవాలు

మాట్లాడుతున్న ఐసిడిఎస్ సిడిపిఓ చల్లాలలిత

శింగనమల, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడిపిఓ చల్లా లలిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పిలల్లో ఊబకాయంపై వివరించారు. ముఖ్యంగా జంక్‌ఫుడ్స్, స్వీట్స్ తినడం, సాఫ్ట్ డ్రింక్స్ తాగడం, శారీరక శ్రమ లేకపోవడం, టీవి, మొబైల్ ఎక్కువగా చూడటం వల్ల ఊబకాయం వస్తుందన్నారు. కావున చిన్ననప్పటి నుంచే పిల్లలకు ఇటువంటివి అలవాట్లు చేయకుండా చక్కటి క్రమశిక్షణ నేర్పిస్తూ, ఆహారంలో కూరగాయలు, మంచి పండ్లు తీసుకునేలా చూడాలన్నారు. రోజూ సైకిల్, స్కిప్పింగ్ వంటివి చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు ధనలక్ష్మి, కార్యకర్తలు భారతి, ప్రమీళ, రుషింగమ్మ, నాగరత్న, రామాంజినమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆర్డిటి కోసం మేము సైతం

ఎస్కేయు వైస్ ఛాన్స్‌లర్‌కి వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

శింగనమల, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీలో ఆర్డిటి కోసం మేము సైతం అనే నినాదంతో ఎమ్మార్పిఎస్, ఎస్సీ, ఎస్టీ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్‌కు ఆర్డిటికి ఎఫ్‌సిఆర్‌ఏ రెన్యూవల్ చేయాలని వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆర్డిటిని రక్షించుకుందాం, ఉద్యోగస్తులు, విద్యార్థులు, ఆర్డిటి సంస్థను కాపాడుకోవడానికి స్పందించి ముందుకు రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్కె తిరుప